నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
ఆదివారం 2 మార్చి 2025 పేజీలు 8



## సృష్టికి ఆధారం మహిళ: ఏఎస్పీ విఠలేశ్వర్

మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం

ప్రతి స్టేషన్‌లో మహిళల ఫిర్యాదుల స్వీకరణకు ఉమెన్ హెల్ప్‌డెస్క్

సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

# కూటమి సుపరిపాలనకు ఫిదా

### అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### తెదేపా తీర్థం పుచ్చుకున్న పుల్లలచెరువు, త్రిపురాంతకం ఎంపిపిలు

### ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు సమక్షంలో అనుచరులతో పార్టీలోకి చేరిక

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనకు అన్నీ వర్గాల ప్రజలు ఫిదా అవుతున్నారని, ఆ నేపథ్యంలోనే టిడిపిలోకి చేరికలు జరుగుతున్నాయని ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుల్లలచెరువు మండల ఎంపిపి కందుల వెంకటయ్య, త్రిపురాంతకం మండల ఎంపిపి గొట్టిముక్కల రిబ్కా వారి అనుచరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా వేసి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలు కార్యకర్తలకు అందేలా చూడాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి అధిష్టానం తగిన గుర్తింపును ఇస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.





# తాడిపర్తి నోరు అదుపులో పెట్టుకో...

ఇష్టమొచ్చినట్లు అసత్యాలు మాట్లాడితే ఊరుకోం

దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి ప్రజల సమస్యలపై మాట్లాడండి

నాడు వెలిగొండను పూర్తి చేశామని పశ్చిమ ప్రాంత ప్రజలను దగా మోసం

జగన్ పాలనలో దళితుల చావులపై నువ్వు ప్రశ్నించావా?

కూటమిని ప్రశ్నించే, విమర్శించే అర్హత వైసిపికి లేదు

టిడిపి శ్రేణులు నీతికి, నిజాయితీకి నిదర్శనం

మీడియాతో టిడిపి ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం, మేజర్ న్యూస్: తాటిపర్తి నోరు అదపులో పెట్టుకొని మాట్లాడాలని టిడిపి ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు హెచ్చరించారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నోరు ఉంది కదా అని ఇష్టమెచ్చి నట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దమ్మేంటే అసెంబ్లీ వెళ్లి నియోజకవర్గ సమస్యలపై మాట్లాడాలని సూచించారు. టిడిపి కార్యకర్తలు నీతికి నిజాయితీకి నిదర్శనం అన్నారు. నీలాగా అవినీతిపరులు కాదని హితవు పలికారు. జగన్ రెడ్డి చెప్పుడు మాటలు విని అబద్దాలు, అసత్యాలు నీచ రాజకీయాలకు తెరదీస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో వెలిగొండ ప్రాజెక్టు కోసం ఎందుకు పాద యాత్ర చేయలేదన్నారు. చంద్రశేఖర్, జగన్‌రెడ్డిని పిలుచుకొని వచ్చి ప్రాజెక్టు పూర్తయ్యిందన్న నువ్వు ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. నిర్వాసితులను జైళ్లలో పెట్టి ప్రాజెక్టు జాతికి అంకితం చేసామని పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేసి ఎమ్మెల్యేగా గెలిచావని పేర్కొన్నారు. అక్రమ కేసులంటున్నావా... ఐదేళ్ల జగన్ పాలనలో అరాచకాలు గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. దళితులు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దళితుల చావుకు కారణమైనప్పుడు నువ్వు ఎక్కడ పోయావ్, ఎందుకు ప్రశ్నించలేదన్నారు. డాక్టర్ సుధా, అచ్చెన్న, కిరణ్‌ల చావుపై జగన్ రెడ్డిని ఎందుకు ప్రశ్నించలేదని ఎద్దేవా చేశారు. ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడితే ఎక్కడికి పోయావ్, అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ మీ గత వైసిపి ప్రభుత్వం అన్న సంగతి ప్రజలకు తెలుసని ఎరిక్షన్‌బాబు గుర్తుచేశారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

### ఇంజినీరింగ్ అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, మేజర్‌న్యూస్: వేసవికాలం దృష్ట్యా జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో అన్ని మండల స్థాయి ఇంజనీరింగ్ అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్య వలన జిల్లాలో ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కృష్ణా కెనాల్ నుంచి మార్చి 7 వరకు నీటి సరఫరా ఉంటుందన్నారు. అదే విధంగా నాగార్జునసాగర్ కెనాల్ నుండి మార్చి 15 వరకు నీరు విడుదల అవుతుందని తెలిపారు. వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్నటువంటి అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను ఈనెల 7 నాటికి నీటితో నింపి నిండుకుండలా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 7న



మిగతా 3లో




# స్త్రీ స్వశక్తితో ఎదగాలి

### వారం పాటు మహిళా దినోత్సవ అవగాహనా సదస్సులు

### ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళలందరూ ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నుంచి వారం రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించడానికి అధికార యంత్రాంగం పలు ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ రిమ్స్ వరకు సాగింది. ఈ ర్యాలీలో పట్టణంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులు, అంగన్ వాడీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు మహిళల హక్కులు, సాధికారతపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్, డిసిపిఓ దినేష్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



8 లో...

## విద్యార్థులూ.. విజయీభవ: కలెక్టర్ అన్సారియా



5 లో...

## 3న ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహించాలి: మంత్రి స్వామి

## స్వచ్ఛతా హీ సేవాలో ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్యలంక సముద్ర తీరాన పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం కె.వి.ఆర్, కె.వి.ఆర్, ఎం.కె.ఆర్ కళాశాల జాతీయ సేవా పథకం విద్యార్థులు, జాతీయ క్యాడెట్ కార్ప్స్ విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సూర్యలంక సాగర తీరం కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు,కాలేజీ సిబ్బంది, తెలుగుదేశం,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో 444వ రక్తదానం




అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో 444వ రక్తదాన కార్యక్రమం శని వారం జరిగింది. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న నాగరాజుపల్లికి చెందిన సత్తెనపల్లి సుజాత(47 )కు వైద్యులు అత్యవసరంగా ఏ బి పాజిటివ్ రక్తం ఎక్కించ వలసినదని చెప్పగా రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, కార్య దర్శి చుండూరి మురళీసుధాకరరావు ప్రోత్సాహంతో మెయిన్ బజారులోని వ్యాపారి నగరికంటి ఆంజనే యులు రక్త దానం చేశారు. దీనితో చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సహించి,రోటరీ ద్వారా చేయించిన 444 వ రక్తదానం. చుండూరి మురళీ సుధాకరరావుని, రక్త దాత ఆంజనేయులుని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, పిఎల్‌వి నరసింహారావు పాల్గొన్నా రు.

## మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే చర్యలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మహిళలకు అత్యవసర సహాయం కోసం పోలీసు ఉమెన్స్ హెల్ప్ డెస్క్ సమాచారం అందించాలని వేమూరు ఎస్ ఐ రవి కృష్ణ తెలియజేశారు.జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు పోలీస్ ఉమెన్స్ హెల్ప్ డెస్క్, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు సమాచారం అందించే విషయాలపై అవగాహన కల్పించారు. పాఠశా లల్లో,కళాశాలలలో విద్యార్థినుల పట్ల అనుచిత ప్రవర్తన కలిగించే విధంగా ప్రవర్తిస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు.కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపి బడ్జెట్ వాస్తవాలకు పూర్తిగా దూరం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవ అంచనాలకు చాలా దూరంగా వుందని, కేవలం అంకెల గారడీ తప్ప ఎక్కడ వాస్తవ కేటాయింపులు జరగలేదని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఛైర్మన్ యార్లగడ్డ గోపి విమర్శి ంచారు. ఓప్రక్క రాష్ట్ర బడ్జెట్ రూ 3 లక్షల కోట్లు దాటిన రాష్ట్రంలో కీలక రంగాలైన ఇరిగేషన్, ఎడ్యుకేషన్,హెల్త్ కేర్ సెక్టార్ల కేటాయింపుల్లో గత బడ్జెట్ కేటాయింపులతో పోల్చు కుంటే ఈ బడ్జెట్లో కేటాయిం పులు తగ్గాయని, రాష్ట్రంలో 83 లక్షల మంది విద్యార్థులు చదువుకుం టుంటే వారికి తల్లికి వందనం క్రింద రూ.9,407 కోట్లు కేటాయిస్తే ఎలా సరిపోతాయని, రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఉం టే వారికి రూ.10,760 కోట్లు కేటాయింపులతో అన్న దాత సుఖీభవ పథకం ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు.

# పారిశుద్ధంపై తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు శనివారం మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి పర్యటించారు. చీలు రోడ్డు వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు పట్టీని తనిఖీ చేసారు.వార్డులలో అంతర్గత రోడ్లను రోజు శుభ్రపరచలన్నారు.దోమల తీవ్రత ఎక్కువగా ఉన్నందున దాని నివారణకు ఫాగ్గింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. డ్రైనేజీ పూడిక తీత పనులు చేయాలన్నారు. కార్మికులు తడి చెత్త,పొడి చెత్త హానికర వ్యర్థ్యాలను వేరు చేసిన తర్వాతే ప్రజల నుండి తీసుకోవాలన్నారు. తడి చెత్త ద్వారా హోమ్ కంపోస్టింగ్ తయారీ విధానాన్ని గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్లాస్టిక్ ను నిషేధం దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.పట్టణంలో ప్లాస్టిక్ నిషేదాన్ని పక్కాగా అమలు అయ్యేలా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్లకు సూచించారు. అనంతరం కలెక్టర్ బంగ్లా రోడ్డు లోని లీకును పరిశీలించిన ఆయన వెంటనే లీకులను బాగుచేయాలనీ అసిస్టెంట్ ఇంజనీర్ వారికి తెలిపారు.అనంతరం పట్టణం లోని పలు ప్రాంతాలలో పెన్షన్ ల పంపిణీ లో పాల్గొన్న ఆయన లబ్ధిదారులకు పెన్షన్ లు అందజేశారు. వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్,పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



రేపల్లే, మేజర్‌న్యూస్: ఆత్మవిశ్వాసంతో సిద్ధమైతే అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించవచ్చు అని నల్లూరిపాలెం చారిట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వీరవల్లి శివ రామకృష్ణ అన్నారు. శనివారం నల్లూరిపాలెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రేపల్లె మండలం నల్లూరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వీరవల్లి శివరామకృష్ణ మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఫ్యాడ్లు పెన్నులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు ఇంకొన్ని రోజులే ఉంది. ఈసమయంలో ప్రతి విద్యార్థి పాఠ్యాంశాల్లోని ముఖ్యమైన అంశాలపై పట్టు సాధిస్తే మంచి మార్కులు పొందడానికి అవకాశం ఉందని వీరవల్లి సూచిం చారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా విద్యాశాఖ కార్యాచరణ అమలు చేస్తోందని చెప్పారు. ఒత్తిడి, భయం లేకుండా సునిశిత పరిశీలన, ఆత్మవిశ్వాసంతో సిద్ధమైతే అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించవచ్చని సూచించారు. నల్లూరీపాలెం జిల్లా పరిషత్ విద్యార్థులు నూరు శాతం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, కే ప్రభాకర్ రావు, నిరంజన్, కుమారి, అమీర్నేని ప్రవీణ్, కాటూరి శ్యామ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా నివారణ అధికారి డా గోపినాథ్ అన్నారు. మండలంలోని మణికేశ్వరం గ్రామంలో శనివారం బాపట్ల జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ గోపీనాథ్ పర్యటించారు. ముందుగా స్థానిక ఆరోగ్య కేంద్రం నందు సిబ్బందితో సమావేశమై చికెన్ గన్యా, మలేరియా, డెంగీ, విష జ్వరాలు బారిన పడకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని మురుగు కాలువ నీరు ఉండడాన్ని గమనించిన ఆయన వెంటనే కాలువ పూడికతీత పనులు చేపట్టాలన్నారు. మరుగు నీరు నిల్వ ఉండడం ద్వారా లార్వా వ్యాప్తిచెంది దోమలు ప్రబలి విష జ్వరాలు త్వరగా వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నేత షేక్ కరిముల్లా, మండల వైద్యాధికారి హరికృష్ణ, వైద్యులు మల్లికా, ఏఎన్ఎం శిరోమణి, స్థానిక నేతలు బడావలి, మీరావలి, మేకల ఆదినారాయణ, బలరామిరెడ్డి, సుధాకర్, మౌలాలి, ఫకీర్ తదితరులు ఉన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ బాపట్ల పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని శనివారం తనిఖీ చేసినారు. విధులలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు సూచించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మార్చి ఒకటవ తేదీ శనివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి అన్నారు. జిల్లాలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఏటువంటి అవాంఛనీయ ఘటనలో చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రాలలోకి పంపడం జరిగిందన్నారు. సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, ఇతర నిషేధిత ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమన్నారు. పరీక్షా కేంద్రాలకు చుట్టుపక్కల ఉండే జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్ లను పరీక్షలు జరిగే సమయంలో మూసివేయడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ ఆదేశాలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విద్యావంతులైన బాలికలతో సమాజంలో చైతన్యం



రేపల్లే, మేజర్‌న్యూస్: బాలికల విద్యతోనే సమాజంలో చైతన్యం వస్తుందని సిడిపిఓ సుచిత్ర అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు భాగంగా శనివారం పట్టణంలోని ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబంలో మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబంలోని వారంతా చైతన్యవంతులు అవు తారని తెలిపారు. భవిష్యత్తు తరాలను అభివృద్ధి పనులు తీసుకువెళ్లేదుకు ఆడపిల్లలు చదువును కొనసాగించాలని కోరారు. విద్యావంతురాలైన మహిళ సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, ఆశాస్త్రీయ విధానాలను ప్రజలకు తెలియజేసి సామాజిక చైతన్య కలిగించడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ మేరకు ఆడపిల్ల చదువు కొనసాగించాలని బాల్యవివాహాలను నిర్మూలించాలని కోరుతూ పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో మున్సిపల్ సూపర్వైజర్ శివ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ, అంగన్వాడి కార్యకర్త మల్లేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

## భవిష్యత్ అంతా సైన్స్‌దే



నగరం, మేజర్‌న్యూస్: విద్యార్థులు సైన్సును నిశితంగా పరిశీలించి అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని, భవిష్యత్ అంతా సైన్స్‌దేనని స్థానిక ఎంఇఓ వీరాంజనేయులు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఈదుపల్లి ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను ఆయన సందర్శించి, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ యోనాబాబు, ప్రిన్సిపల్ నాగరాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధులపట్ల పశు వైద్యశాలలో టీకాలు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రతి ఒక్క రైతు తమ గేదలకు, ఆవులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలని తెనాలి డివిజన్ పశు వైద్య అధికారి డాక్టర్ పద్మ రైతులకు సూచించారు. శనివారం మండలంలోని కూచినపూడి పశు వైద్యశాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు మరియు బ్రూసిల్లా వ్యాధి నిరోధక టీకాల వేసే ప్రారంభం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పై తెలుపబడిన వ్యాధులకు బ్రూసిల్లా టీకాలు ప్రతి గ్రామంలో ఈనెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు మా సిబ్బంది అందిస్తారన్నారు. ఈ మాసంలో ప్రతి ఒక్క రైతు తమ గేదలకు, ఆవుల కు, గాలి కుంటి వ్యాధి సోకకుండా టీకల వేయించి 4 నుండి 8 నెలల మధ్యలో ఉన్న పెయ్యి దూడలకు బ్రూ సెల్లా టీకలు వేయించుకోవాలని సూచించారు.

## నాటుసారా వలన కలిగే నష్టాలపై అవగాహన ర్యాలీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నాటు సారాయి అపరిశుభ్రంగా అశాస్త్రీయ పద్ధతిలో తయారు చేయటం వలన నాటు సారా యందు ఎక్కువ మోతాదు లో విషపూరిత రసాయనాలు ఉండి త్రాగే వారికి అనారోగ్య కరముగా క్షీణి ంచి వారితో పాటు వారి కుటుం బాలు ఆర్థికంగా సామాజికంగా దెబ్బతింటా యని ఎక్సైంజ్ అసిస్టెంట్ కమిషనర్ కె .విజయ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నవోద య 2.0 కార్యక్రమంలో భాగంగా శని వారం అసిస్టెంట్ కమిషనర్ ప్రొఫెషన్ , ఎక్సైంజ్ ఒంగోలు శ్రీమతికే విజయ ఆధ్వర్యంలో స్థానిక నగరం ఎక్సైంజ్ సీఐ శ్రీరామ్ ప్రసాద్‌తో కలిసి నిజాంపట్నం మండలం దిండి పంచాయితీ పరి షవారిపాలెం, నిజాంపట్నం గ్రామంలో నాటు సారా పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహిచారు. కార్యక్రమంలో ఎక్సైంజ్ సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్లో విద్యార్థినులతో ఓపెన్ హౌస్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ విద్యార్థినీలకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిర్వహించినట్లు ఎస్సై సంపత్ కుమార్ శనివారం తెలిపారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు, కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి లా అండ్ ఆర్డర్ గురించి ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందిని విద్యార్థినిలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ పిల్లల భద్రత మరియు శ్రేయస్సును ప్రోత్సహించడంపై దృష్టి సారించింది. హింస, దుర్వినియోగం, నిర్లక్ష్యం, దోపిడీ నుండి రక్షించాల్సిన పిల్లల హక్కుల గురించి అవగాహన పెంచడం, సురక్షితమైన కుటుంబ వాతావరణం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం దీని లక్ష్యం. పోస్టర్లు, పోస్కోపై వీడియో మొదలైన వాటి ద్వారా తల్లిదండ్రులు, సంరక్షకులకు సానుకూల పద్ధతుల గురించి అవగాహన కల్పించడం ద్వారా గృహ హింస, పిల్లల దుర్వినియోగం కేసులను తగ్గించడం, పిల్లల అక్రమ రవాణా, శ్రమ దోపిడీని నిరోధించడం ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలు






మద్దిపాడు, మేజర్‌న్యూస్ : ఇసుజు కారు మోటార్ సైకిల్ ను ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. అందిన సమాచారం మేరకు ఒంగోలు నుండి అద్దంకి వెళ్తున్న తాటి అజయ్ కుమార్ మరో వ్యక్తి మోటార్ సైకిల్ పై వెళుతుండగా వెనుక నుంచి ఇసుజు కారు అతివేగంగా మోటార్ సైకిల్ ను వెనక నుండి ఢీకొనడంతో మోటార్ సైకిల్ పై నుండి ఇద్దరు వ్యక్తులు ఎగిరి కింద పడ్డారు. వారిలో తాటి అజయ్ కుమార్ కు తలపై తీవ్ర గాయాలు కాగా స్థానికులు హైవే పెట్రోలింగ్ పోలీసులకు తెలపగా ఘటనా స్థలానికి హైవే పెట్రోలింగ్ పోలీసులు చేరుకొని, హైవే అంబులెన్స్‌లో గాయపడిన వ్యక్తిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కాగా ఇసుజు వాహనం నడుపుతున్న కనుమూరి శ్రీహరి రావు ను మద్దిపాడు పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సమాచారం.

## రాష్ట్ర బడ్జెట్‌ను సవరణ చేయాలి

### వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు నిధులు కేటాయించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర బడ్జెట్‌ను సవరణ చేయాలని, వెలిగొండ ప్రాజెక్టుకు రూ 2 వేల కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ సిపిఎం సిపిఎం ఆధ్వర్యంలో ఒంగోలు సాగర హోటల్ సెంటర్లో బడ్జెట్‌పై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శులకు సభ్యులు తంబి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం జిలా నిధులు కేటాయించుకోవడం అన్యాయం అన్నారు. ఈ బడ్జెట్ సవరణలో వచ్చేంతవరకు జిల్లా ప్రజలు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర జిల్లా కమిటీ సభ్యులు జీ రమేష్ బంక. సుబ్బారావు, ఎస్టీ హుస్సేన్, హనుమంతరావు, మాలకొండయ్య సుబ్బారెడ్డి, ఎస్‌డి హుస్సేన్, జి. ఆదిలక్ష్మి కేఎఫ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తి పోలీస్ స్టేషన్లో 'ఓపెన్ హౌస్'

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శనివారం మొదటి రోజు చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో ''ఓపెన్ హౌస్:: కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఎం సుబ్బారావు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలు తీసుకుంటున్న చర్యలు పోలీస్ స్టేషన్లో మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఉమెన్ హెల్ప్ డెస్క్'' పనితీరు గురించి, పోలీసుల విధులు గురించి, నిర్వహణ, నేరాలు నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు, దొంగతనాలకు శిక్షలు, శాంతిభద్రతల పరిరక్షణపై విద్యార్థులకు సీఐ సుబ్బారావు అవగాహన కల్పించారు..

## త్వరలో సింగరాయకొండ యువత జనసేన తీర్థం

### భవిష్యత్తులో తిరుగులేని రాజకీయశక్తిగా జనసేన: కంది రవిశంకర్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోనీ రవి ప్రియ మాల్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన నాయకులు కంది రవిశంకర్‌ని సింగరాయకొండ మండల యువత కలిశారు. అతి త్వరలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరబోతున్నారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ పార్టీ మీకు అండగా ఉంటుందని తెలియజేశారు. రానున్న రోజుల్లో మీరు జనసేన పార్టీ బలోపేతంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

## కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ చీమకుర్తిలో ధర్నా




చీమకుర్తి, మేజరన్యూస్: ఆప్కాస్ ఉద్యోగులు, కార్మికులను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనే రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ శనివారం మునిసిపల్ కార్యాలయం వద్ద మునిసిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ చీమకుర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరిగినది. పట్టణ కార్యదర్శి పి. పద్మ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సీఐటీయు నాయకులు పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ కార్మికులు తమను పర్మినెంట్ చేయాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని కోరుతుంటే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దుచేసి కార్మికులను ప్రవేట్ ఏజెన్సీలకు అప్పగించాలని నిర్ణయించడాన్ని సీఐటీయు తీవ్రంగా వ్యతిరేకస్తుంది అన్నారు. రాష్ట్రప్రభుత్వం పునరాలోచన చేసి మునిసిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్,ఎన్ఎమ్ఆర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, బదిలీ కోవిడ్ కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే పోరాటం ఉధృతం అవుతుందన్నారు. కార్యక్రమంలో యూనియన్‌నాయకులు ఏడుకొండలు, కోటేశ్వరరావు, నాగయ్య, అరుణ, చెన్నమ్మ, కోటేశ్వరి శ్రీను,గోవిందు, దాసు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ త్యాగాలు చిరస్మరణీయం



కనిగిరి, మేజర్‌న్యూస్: అంబేద్కర్ త్యాగాలను ఎన్నటికీ మరువలేమని ఏడిపిఎస్ రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ అంబేద్కర్‌ని స్మరించుకునే కార్యక్రమంలో భాగంగా ఒంగోలు బస్టాండ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కనిగిరి ఎంపీపీ దొంతులూరి ప్రకాశం, అంబేద్కర్ రిస్ట్ పాప బత్తిన నారయ్య చేతుల మీదుగా పూల అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు చెరుకూరి చిన్న కాశయ్య, మాలల ఐక్యవేదిక నాయకులు కలవకూరి శాంతరాజు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు కొటికల బాలబాదుర్ల కోటపాటి రమణ సుధాకర్ మురహరి వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఉపాధ్యాయులు పందిటి కొండ చిన్నయ్య, జర్నలిస్ట్ కుందుర్తి వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ ధర్మేందర్, బొట్టు శ్రీను, పలుకూరి భాస్కర్, కాంట్రాక్టర్ దిలీప్, లిబరేషన్ పార్టీ ప్రకాశం జిల్లా కన్వీనర్ దమ్ము కేశవులు, సుభాష్, కల్లు వెంకట్ నారాయణ రిటైర్డ్ వీఆర్వో వెలుగొండయ్య కొటికల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

**మొదటి పేజీ తరువాయి** సాయంత్రం నాటికి ట్యాంకుల నీటి సామర్థ్యం, నీటితో నింపిన లెక్కలను నివేదిక రూపంలో అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలోని ట్యాంకుల వివరాలను ఎస్ఇ ఆర్‌డబ్ల్యూఎస్, పట్టణ ప్రాంతంలోని ట్యాంకుల వివరాలను బాపట్ల మున్సిపల్ కమిషనర్ నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. ట్యాంకులలో నీటి నిల్వలు తగ్గితే ఎప్పటికప్పుడు వాటిని నీటితో నింపాలని ఆయన సూచించారు. అన్ని ట్యాంకులలో వంద శాతం నీరు నిల్వ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. నీటి సరఫరాలో పైపుల లీకేజీలు పర్యవేక్షించి వాటిని సరిచేయాలన్నారు. ఎక్కడా కూడా నీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి సాంద్రత, క్లోరినేషన్ పరీక్షించుకోవాలన్నారు. జిల్లాలో నీటిని తరలించుటకు కావలసిన నీటి ట్యాంకులు విషయంలో ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా నీటి సమస్య రాకుండా చూడాలని ఆయన అన్నారు. జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా నీటి సమస్య ఏర్పడినట్లు తెలిసిన యెడల వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎప్పటికప్పుడు నీటి సరఫరా వివరాలు తెలుసుకొని వాటిని సరి చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వీక్షణ సమావేశం ద్వారా రేపల్లె, చీరాల మున్సిపల్ కమిషనర్లు,అన్ని మండల ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠినచర్యలు: సిఐ

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండలంలో పలు శాఖల ఆధ్వర్యంలో శనివారం మహిళా వారోత్సవాలు ప్రారంభించారు. శనివారం ఒంగోలు రూరల్ సర్కిల్ సిఐ .శ్రీకాంత్ బాబు మద్దిపాడు పోలీస్టేషన్లో పలు పాఠశాలల విద్యార్థుల తో పాటు మహిళా పోలీసులతో సమావేశం ఏర్పరిచారు. ఈరోజు నుంచి వారం రోజులపాటు మహిళా దినోత్సవ వారోత్సవాలు జరుగుతాయని ఆయన తెలిపారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్‌లు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండవ ప్రభాకర్. మహిళా ఉపాధ్యాయులు. అంగన్వాడీ సూపర్వైజర్స్. ఆశా వర్కర్లు. ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## మద్యం దుకాణంలో తనిఖీ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన మద్యం దుకాణాన్ని ఎక్సైజ్ సీఐ .సుకన్య తన సిబ్బందితో కలిసి శనివారం సాయంత్రం తనిఖీ చేశారు. దుకాణంలో రిజిస్టర్లు పరిశీలించి స్టాక్ సరిపోల్చారు. దుకాణాల వద్ద మద్యం సేవించకుండా చూడాలని ఆమె లైసెన్స్ దారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆమె వెంట ఎస్సై నగేష్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న నేరాలు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవిటీజింగ్, ఫోక్సో కేసులు, చట్టాలు తదితర వాటిపై ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ బాబు విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఒంగోలు రూరల్ సర్కిల్ కార్యాలయంలో శనివారం జరిగిన విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ నందు జరిగే ప్రజల సేవలపై సీఐ శ్రీకాంత్ బాబు వివరించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ మహిళా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఈ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఉమెన్ హెల్ప్ డెస్క్ వాటి సేవలు తదితర వాటిపై బాలికలకు ఉమెన్ ఏఎస్ఐ ఎం.వెంకటలక్ష్మి ఉమెన్ హెచ్.జి వెంకట పద్మావతి వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లుపై వారు తెలియజేశారు.

## ఇళ్ల మధ్య ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలి: షేక్ జిలాని



చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల పట్టణం పేరాల మసీదు సెంటర్లో గృహ నివాసాల మధ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ పార్మర్ ను వెంటనే తొలగించాలని దళిత బహుజన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని డిమాండ్ చేశారు. శనివారం ట్రాన్స్ఫార్మర్ ఎదుట స్థానికులతో కలచి ఆందోళన చేపట్టారు. సందర్భంగా జిలాని మాట్లాడుతూ నిత్యం విద్యుత్ సరఫరా ఉండే ట్రాన్స్ఫార్మర్ ఇల్లమధ్య ఉంటే ప్రజల ప్రాణాలకే ముప్పు ఉంటుందన్నారు. ముఖ్యంగా ఓ ఇంటి వాకిట్లో ట్రాన్స్ఫార్మర్ ఉందంటే.. అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని చెప్పారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ పార్మర్ ను మరో చోటకు తొలగించాలన్నారు. కార్యక్రమంలో రషీద్,ఇక్బాల్, సమద్, ముని, కరీమ్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అభివృద్ధి,సంక్షేమానికి సమ ప్రాధాన్యత కల్పించారని మాజీ మంత్రి,వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు.రాష్ట్ర బడ్జెట్ పై ఆయన ఒక ప్రకటనలో తన అభిప్రాయాన్ని వ్యక్తం జేశారు. ఆదాయం,అప్పులు బేరీజు వేసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకు వేసిందని ఏ మ్మెల్యే తెలిపారు. విద్యార్థుల చదువులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తల్లికి వందనం పథకం అమలుకు బడ్జెట్లో రూ.9,407 కోట్లు నిధులు కేటాయించడం శుభ పరిణామమన్నారు.బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో పెద్దపీట వేసిందని కొనియాడారు.బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం మరోసారి బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకుందని తెలిపారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం రూ.6,705 కోట్లు కేటాయిండాన్ని తాను స్వాగతి స్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఎస్సీ,ఎస్టీ, బీసీ,ముస్లిం మైనార్టీలు, మహిళా శిశు సంక్షేమం,దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరి గణనలోనికి తీసుకుందని తెలి పారు.పాఠశాల,ఉన్నత విద్య,వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్,పురపాలక, జల వనరులు, గృహ నిర్మాణ శాఖలకు నిధులు కేటాయించిన కూటమి ప్రభుత్వం,చేపట్టే అభివృద్ధిని చెప్పకనే చెప్పిందని అభిప్రాయపడ్డారు. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు అన్ని రంగాల అభివృద్ధికి ముందు చూపుతో నిధు లు కేటాయించిన ముఖ్య మంత్రి నారా చంద్రబా బు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లకు,ఈ సందర్భంగా ఆనందబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గజ్జల కోటిరెడ్డి కుమార్తె వివాహం సందర్భంగా శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని పెండ్లికుమార్తెను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర వెంట మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, నాయకులు యన్.సి. మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, ముప్పాళ్ల శ్యామసుందరరాజు, తొడిటి గోపి, చెరుకుపల్లె వెంకటరెడ్డి, జె.లక్ష్మీదేవి, బత్తుల వెంకటాద్రి, పి.నరసయ్య, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# సైన్స్ మంచికి ఉపయోగిస్తే ప్రయోజనం: వి.భూపతిరావు




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి అనేక సృజనాత్మక కార్యక్రమాలు చేపడుతుందని మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాజీపాలెం ప్రధానోపాధ్యాయులు వి.భూపతిరావు పేర్కొన్నారు.శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ సైన్స్ పట్ల ఆసక్తిని అభిరుచిని పెంపొందించేందుకోవాలని విద్యార్థులను కోరారు. సైన్స్ వల్లనే అన్ని రంగాలు అభివృద్ధి చెంది ముందుకు దూసుకెళ్తున్నాయని, సైన్స్ యొక్క అభివృద్ధి ఫలాలు పేదవారి సంక్షేమం కోసం పాటుపడేలా భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. ఎందరో శాస్త్రవేత్తల కృషి ఫలితంగా ఈరోజు మానవుడు సుఖవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడని అదే సమయంలో కాలుష్యం బారిన పడకుండా ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. అనంతరం అప్ కాస్ట్ వారి సహకారంతో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వకృత్వం, తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఏ. శ్రీనివాసరావు, మల్లీశ్వరి, మహేశ్వరి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పచ్చవలో రజోత్సవ వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పశ్చిమ గ్రామంలో పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమక్షంలో శనివారం రజోత్సవ వేడుకలు ఆ గ్రామ సర్పంచ్ కె.కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విశేషం అన్నారు పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకారంతోపాటు దాతలు సహకారం ఎంతో అవసరమని మరోసారి గుర్తు చేశారు. అయితే ఎంతటి చక్కటి కార్యక్రమం చేపట్టిన ఉపాధ్యాయులను విద్యార్థులను ఘనంగా సత్కరించారు. అంతే గాక విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. విద్యార్థులకు క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు కూడా జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 డోలా శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# ఆర్థిక సంక్షేభంలోను సంక్షేమ పథకాలు అమలు



దర్శి, మేజర్‌న్యూస్: ఆర్థిక సంక్షేభంలోను సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లలను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిశనివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా కొత్త పల్లి గ్రామ ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారం, గ్రామ రహదారి అభివృద్ధి, పక్కా ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, యంపిడిఓ కృష్ణ మూర్తి, టిడిపి నాయకులు గొర్రె సుబ్బారెడ్డి నియోజకవర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, గ్రామంలోని నాయకు లు, మహిళలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

## ఎమ్మెల్యే కందుల



మార్కాపురం, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్టు పై మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వైసీపీ నేతల తీరును ఖండించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏపీ ప్రజల్లో కాంతులను నింపితే, వైసిపి నాయకులు ఓర్వలేక విషం చిమ్ముతున్నారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు అభివృద్ధికి పునాదులు వేసింది. తెలుగుదేశం ప్రభుత్వమే అని, అధికారంలోకి వచ్చిన జగన్ మెహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే, ఒక బిందె నీళ్లు తేకుండానే జాతికి అంకితం చేసిన ఘనత వైసీపీ పాలకులదే అన్నారు. ఎన్నికల కంటే ముందే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రజలకు అబద్ధపు హామీలిచ్చిన జగన్ రెడ్డి ఎందుకు పూర్తి చేయలేక పోయారో సమా ధానం చెప్పాలన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి వెలుగొండ జలాలను రైతాంగానికి అందించేందుకు ఎన్డీయే కూటమి కట్టుబడి ఉందన్నారు.

# పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని 34, 35వ వార్డులలో శనివారం జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఆర్థికంగా రాష్ట్రాన్ని చిన్న భిన్నం చేసి పెన్షన్ ఏ రోజున ఒకటో తేదీన ఇచ్చిన పాపాన పోలేదని అన్ని వ్యవస్థలను బ్రస్టు పట్టించారు అని కానీ ఇప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్‌ను ఓకే సారి వెయ్యి రూపాయలు పెంచారని ఆ ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి చెల్లుతుందని అన్నారు. గత వైసీపీ పాలనలో పెన్షన్‌ను 1000 రూపాయలు పెంచుతానని చెప్పి ప్రజలను నిలువునా దగా చేసి దానికి ఐదు సంవత్సరాలు సమయం తీసుకున్నారు అని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గోల్డ్ కార్డ్ అవార్డు అభినందనీయం: తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: భారతదేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల సైనిక సంక్షేమ బోర్డుల కన్నా మెరుగ్గా పని చేస్తూ మాజీ సైనికులకు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు ఉత్తమమైన సేవలు అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ విభాగానికి భారత దేశ కేంద్ర ప్రభుత్వంచే ప్రతిష్ఠాత్మకంగా ఇవ్వబడే స్కాచ్ గోల్డ్ కార్డు అవార్డు రావటం రాష్ట్రంలోని మాజీ సైనికులు అందరికీ గర్వకారణం అని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ విభాగం చరిత్రలో ఇంతటి గొప్ప అవార్డును పొందడం ఇదే ప్రథమం అని తెలియజేశారు. రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ విభాగానికి సిబ్బంది కొరత ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని ప్రతి మాజీ సైనికునికి, ప్రతి మాజీ సైనికుని కుటుంబ సభ్యులకు వీలైనంత సంక్షేమం అందే విధంగా చూడాలి అని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వటమే కాకుండా స్వయంగా తాను కూడా మాజీ సైనికుల తో మమేకమౌతూ మాజీ సైనికుల సమస్యల పరిష్కారమై విడతల వారీగా జిల్లాలలో కూడా పర్యటిస్తూ క్రమశిక్షణ కు మారుపేరుగా సరైన పద్ధతిలో తన ఉద్యోగ బాధ్యతలను నిర్వహించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి వెంకట రెడ్డి లాంటి సిన్సియర్ అధికారి పని తీరు వల్లనే స్కాచ్ గోల్డ్ కార్డు వచ్చింది అనటంలో సందేహమే లేదు అని ఎంపీటీసీ తాండ్ర అన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల లోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక బాపట్ల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రానికి ఆయన చేరుకుని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోని వివిధ గదులలో కలియ తిరిగారు. ఆ కేంద్రంలో 357 మంది విద్యార్థులను కేటాయించగా, హాజరు, గైర్హాజర్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. 349 మంది విద్యార్థులు హాజరుకాగా, 8 మంది గైర్హాజరైనట్లు ప్రధాన ఆచార్యులు ఆయన దృష్టికి తెచ్చారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 10,357 విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉందన్నారు. 36 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరిగాయన్నారు. తొమ్మిది వేల 927 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని కలెక్టర్ చెప్పారు. మిగిలిన 430 మంది విద్యార్థులు గైర్హాజరై నట్లు తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగలేదని, ప్రశాంత వాతావరణంలో తొలిరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయన్నారు. ఆర్డిఓ పి గ్లోరియా, తహసిల్దార్ సలీమా, కళాశాల ప్రధానాచార్య లు జి కోటేశ్వరరావు, సి ఎస్ టి.భవాని, తదితరులు ఉన్నారు.

# టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు రామచంద్ర కోట గ్రామంలో 219, 220 బూత్‌లలో సభ్యత్వం కార్డులను ఇంటింటికీ వెళ్లి కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది. సభ్యత్వం కార్డు వల్ల ఉపయోగాలు తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్ర మంలో క్లస్టర్ 8 ఇంచార్జి షేక్ మాబు, యూనిట్ 41 ఇం చార్జి ఈదర మల్లయ్య గ్రామ పార్టీ అద్యక్షుడు ఎం.సు బ్బారాయుడు బూతు ఇంచార్జీలు సుబ్బయ్య వెంకటే శ్వర్లు గ్రామ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మిరెడ్డి, వెం కటేశ్వరరెడ్డి, దేవయ్య, యోహాను, యేసయ్యా, పోల య్య, దానియేలు, హనోక్, నాగేష్, శాంతి రాజు పాల్గొన్నారు.

# 3న ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహించాలి

## అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి డాక్టర్ స్వామి





మర్రిపూడి, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన మర్రిపూడిలో ఈనెల 3వ తేదీ సోమవారం ప్రజా సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ డే ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదేశాలు జారీ చేశారు. శనివారం మండలంలోని గార్లపేట గ్రామ పంచాయతీ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం పంపిణీ మరియు 73 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు, సందర్భంగా కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డితో మాట్లాడుతూ మూడవ తేదీ సోమవారం మర్రిపూడి గ్రీవెన్స్ డేలో పాల్గొని ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని ఆదేశాలు జారీ చేశారు. వివిధ రకాల సమస్యలకు సంబంధించి వచ్చేవారికి అధికారులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలకు పరిష్కార దశగా పనిచేయాలని తాసిల్దార్ జోల నరసింహారావుకి ఆదేశాలుజారి చేశారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ కూడా తప్పక హాజరుకావాలన్నారు,ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి డోల కోరారు.

# 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించాలి

## అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



ఒంగోలు, మేజర్న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. జిల్లా ఎస్పీ ఏ.అర్ దామోదర్తో కలిసి ఇందుకు సంబంధించిన శాఖల ఉన్నతాధికారులతో శనివారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ వారం రోజుల పాటు వివిధ అంశాలపై అవగాహన, మహిళల హక్కులను తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టరు దిశానిర్దేశం చేసారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, కిశోర బాలికలకు తమకు ఉన్న మెరుగైన భవిష్యత్తు అవకాశాలు తెలియజేయాలన్నారు. అదే విధంగా స్కూల్స్లో వ్యాస, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం చిన్నపాటి మెళుకువలను తెలియజేసేలా పోలీసు శాఖ అద్వర్యంలో తమ కార్యాలయంలో ఒక గంట పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని, మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. వివిధ రంగాలలో ఉత్తమ పనితీరు, ప్రదర్శన కనపరచి సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన మహిళలను 8వ తేదీన జరిగే వేడుకలలో సన్మానించాలని ఈ సమావేశంలో కలెక్టరు నిర్ణయించారు. అలాంటి వారిని గుర్తించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా మహిళలకు అందుతున్న సేవలను తెలియజేసేలా ప్రత్యేక స్టాల్స్ కూడా 8వ తీదీన ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో బి. చిన ఓబులేసు, ఏఎస్పీలు నాగేశ్వరరావు, అశోక్ బాబు, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, మెప్మా పిడి శ్రీహరి, జెడ్పీ సిఈవో చిరంజీవి, డిఈవో కిరణ్ కుమార్, స్టెప్ సిఈవో శ్రీమన్నారాయణ, డిసిపివో దినేష్ కుమార్, డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుదే



కనిగిరి, మేజర్న్యూస్: ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదే అని టీడీపి పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు. మున్సిపాలిటీ లోని 20 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు తోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు రాచగుల్లా మోహన్, అబ్దుల్ ఖాదర్, అంజి నాయుడు, నాగేశ్వరీ, మున్నాఫ్, అజయ్, పుల్లారావు, రబ్బానీ, రాము, పూర్ణ, బ్రహ్మం, ఆసిఫ్ తుదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పింఛన్ల పంపిణీని పరిశీలించిన సాంఘిక సంక్షేమ ఏడి



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: మండ లంలోని చింతకుంట్ల, కొనకన మిట్ల పంచాయతీలలోని వికలా ంగులకు పంపిణీ చేస్తున్న పెన్షన్లను శనివారం సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ ,మండల ప్రత్యేక అధికారి అర్చన పరిశీలించారు. వికలాంగులకు సంబంధించిన ధ్రువ పాత్రాలను, ఆధార్ కార్డులను నిశితంగా పరిశీలించారు. నెల నెల పెన్షన్ల డబ్బులు అధికారులు ఇస్తున్నారా లేదా అని స్వయంగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు ఏడి అర్చన పెన్షన్లు పంపిణీ చేశారు.వీరితోపాటు ఎంపీడీవోటి ఈశ్వరమ్మ, అసిస్టెంట్ ఇంజనీర్ అంబటి మధు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, వైష్ణవి ఉన్నారు.

# నేడు నూతన సర్కిల్ కార్యాలయం ప్రారంభం

## ప్రారంభం చేయనున్న ఎస్పీ దామోదర్

## దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఐ, ఎస్ఐ

పొదిలి, మేజర్న్యూస్: నూతన హంగులతో నిర్మించిన సర్కిల్ కార్యాలయం ఆదివారం ప్రారంభానికి సిఐటి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమనలు సర్వం సిద్ధం చేశారు. ఉదయం 11 గంటలకు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. సర్కిల్ కార్యాలయం ప్రారంభం కార్యక్రమంలో దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ తోపాటు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొంటారని చెప్పారు. ప్రారంభ ఏర్పాటులను సిఐ, ఎస్సైలు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

# సమాజంలో ప్రతి ఒక్కరు దాతృత్వం కలిగి ఉండాలి

## పేదలకు ఉచిత అంబులెన్స్ సేవలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ






దర్శి, మేజర్న్యూస్: సమాజంలో ప్రతి ఒక్కరు దాతృత్వం కల్గి ఉండి తోటి వారికి సహాయ పడాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్ లోని శ్రీ పద్మావతి కల్యాణ మండపం పక్కన పేలప్రోలు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత అంబులెన్సు సేవలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఎంతో ప్రయోజనాన్ని ఇచ్చే అంబులెన్స్ను అందించే దాతృత్వం అందరికీ ఆదర్శం అన్నారు. ఇలాంటి దాతృత్వం గల సంస్థలను, వ్యక్తులను మనం ఈ సందర్భంగా గౌరవించుకోవాలన్నారు. సంపాదన ధ్యేయంగా ఉన్న ఈ కాలంలో ప్రజల కోసం, తన గ్రామం కోసం, చుట్టూ ఉన్న తన వారి కోసం ఏదో చేయాలన్న ఒక మంచి సంకల్పంతో దర్శి ప్రజలకు ఉచిత అంబులెన్స్ ను అందించిన ట్రస్ట్ అధినేత మంచినేని శ్రీనివాస రావు, మాధవి ఆదర్శంగా నిలిచారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అభిప్రాయం పడ్డారు. ఇలాంటి వారిని మనం ఆదర్శంగా తీసుకొని వీరికి వెన్నుదన్నుగా మనం అందరం ఉండాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల బాగోగులు కోసం, ప్రజల అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ నారా లోకేష్ బాబు ఇలాంటి మంచి కార్యక్రమాలకు చేయూతనిస్తున్నారని ఇవ్వాలని కోరుకుంటున్నారని ఆమె వివరించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని డాక్టర్ లక్ష్మి తెలిపారు. ఈసందర్భంగా డా.లక్ష్మిని డాక్టర్ కోటిరెడ్డిని పేలప్రోలు ఛారిటబుల్ ట్రస్ట్ సన్మానించి ప్రారంభోత్సవానికి విచ్చేసి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో వివిద హోదాల్లో టిడిపి నాయకులు దారం సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నా తదితర నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# క్విస్ కళాశాలలో మహిళలు, విద్యార్థినులకు పోటీలు






ఒంగోలు, మేజర్న్యూస్ : ఈనెల 8వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా జేఎన్టీయూ కాకినాడ ఆధ్వర్యంలో విద్యార్థినులకు, మహిళా ఉపాధ్యాయురాళ్లకు శనివారం వివిధ పోటీలు నిర్వహించారు. ప్రకాశం జిల్లాకు సంబంధించి క్విస్ కళాశాలలో ఈ పోటీలు ఏర్పాటు చేశారు. పాటలు, డ్యాన్స్, మ్యూజికల్ ఛైర్స్, కోకో, ఉపన్యాసం, చదరంగం పోటీలు నిర్వహించారు. ప్రకాశం జిల్లాలో జేఎన్ టీయూ కాకినాడ పరిధిలో ఉన్న వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 150 మంది విద్యార్థినులు, ఉపాధ్యాయురాళ్లు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లు క్విస్

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ గాయత్రి దేవి తెలియజేశారు. మహిళల గురించి, వారి అభివృద్ధి గురించి, ఉమెన్స్ డే గురించి విద్యార్థులు అద్భుతంగా వివరించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సామాజిక కార్యకర్త సాధినేని యామిని శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మహిళల అభివృద్ధి, మహిళా సాధికారత, విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ హిమబిందు, కో -ఆర్డినేటర్గా వ్యవహరించారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల కల్చరల్స్ డీన్ నవనీత కృష్ణన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ ఇంఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్విస్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ గాయత్రి దేవి, మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లాలో ఉత్తమ వైద్యశాలగా తీర్చిదిద్దుతాం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం లోని ప్రభుత్వ వైద్యశాల ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇవాల్టి నుండి థైరాయిడ్ మిషన్ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచామని, ఐసియూను త్వరలోనే అందుబాటులోకి తేవడానికి అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నామని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆహ్వానించి వీటన్నిటికీ ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పేషెంట్లకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూశారు. ఈ కార్య క్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్, వైద్య సిబ్బంది, సహాయక సిబ్బంది, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత టీకాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: అంటువ్యాధుల నుంచి పశు సంపదను అధికారులు కాపాడాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభ సూచికగా గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు.పశు సంపదను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పశువైద్యాధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. ఈనెల ఒకటి నుంచి 30వ తేదీ వరకు వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగానే పశువులకు వేస్తామన్నారు. గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు, బ్రాసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను పశువులకు వేస్తామన్నారు. పశు సంపద సంరక్షణకు పశు పోషకులు సహకరించాలన్నారు. ప్రభుత్వం ద్వారా ఉచితంగా వస్తున్న టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, తదితరులు, పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: సైబర్ నేరాలు పట్ల ఎంతైనా అవగాహన అవసరమని ఐ ఎస్ ఈ ఏ.( ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషనల్ అండ్ అవేర్నెస్) సైబర్ అంబాసిడర్ వల్లూరు నాగ వెంకట నాథ్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వేణు మాధవ్ స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు పాల్గొని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు కోరారు. ఈ సందర్భంగా వెంకటనాథ్ మాట్లాడుతూ తెలియని నెంబర్స్ నుంచి కాల్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని అనుమానం గా ఉన్నచో 1930 కి ఫోన్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కిట్స్‌లో జనరేటివ్ ఏఐ, క్లౌడ్ కంప్లీటింగ్‌పై వర్క్‌షాప్

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో వారం రోజులపాటు రెస్వంత క్లౌడ్ సొల్యూషన్ వారి ఆధ్వర్యంలో జనరేటివ్ ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్‌పై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్‌లో కళాశాల ఆర్టిఫిసియల్ ఇంటెలిజెంట్ మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మూడవ సంవత్సరపు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అలానే ఈ వర్క్ షాప్‌లో విద్యార్థిని విద్యార్థులకు ఏఐ, క్లౌడ్ కాంపిటీటివ్ వలన ఐటీ పరిశ్రమలో ఉండే ఉపయోగాలు, ఉపాధి అవకాశాల గురించి ఒక వారం పాటు వర్క్ షాప్ నిర్వహించామని, జనరేటి ఏఐ ప్రత్యేకంగా క్లౌడ్ కంప్యూటర్ కలిపినప్పుడు ఇది వ్యాపారాలు పరిశోధనలు విద్య ఆరోగ్యం సంరక్షణ వంటి విభాగాల్లో విప్లవాత్మకంగా మార్పులను దారితీసింది అని తెలిపారు. అలానే జనరేటివ్ ఏఐ అనేది డేటాను విశ్లేషించి కొత్త




కంటెంట్ను ఉత్పత్తి చేయగలిగే మోడల్ను రూపొందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఇవి టెక్స్ట్ ఇమేజెస్ వీడియోస్ కోడ్ అండ్ మ్యూజిక్ వంటి అనేక ఫార్మేట్స్‌లో డేటాను రూపొందించగలుగుతాయని తెలిపారు. ఈ వర్క్ స్టాపునకు రిసోర్స్ రెస్వాంత్ క్లౌడ్ సొల్యూషన్ కంపెనీ వారు, చైతన్య బాలాజీ, రాఘవేంద్ర వెంకట్ రెడ్డి, నాగార్జున, శివ రంగారెడ్డి, కృష్ణ వ్యవహరించారు. ఈ వర్క్ షాప్‌కు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ అండ్ మిషన్ లెర్నింగ్ విభాగపతి ఏ.అమృతవల్లి వ్యవహరించారు.

# వెంగయ్యను సత్కరించిన కాకతీయ కమ్మసత్రం ప్రతినిధులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: న్యాయవాద వృత్తిలో డాక్టరేట్ సాధించిన మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్యను కోవిలంపాడు పంచాయతీ మిట్టపాలెం గ్రామం నారాయణస్వామి దేవస్థానం సమీపంలోని కాకతీయ కమ్మఅన్నదాన సత్రం కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండల టిడిపి అధ్యక్షుడుగా పార్టీఅభివృద్ధికి విశేషంగా కృషిచేసి ఇటీవల ఎన్నికల్లో మండలంలో మెజారిటీ సాధనకు కష్టపడి పనిచేసిన వెంగయ్య ప్రజలకు మరింత సేవలు అందించాలని న్యాయవాదవృత్తిలో డాక్టరేట్ సాధించడం గొప్పవిషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంగయ్య,



కమ్మసత్రం ప్రధానకార్యదర్శి పాములపాటి మాధవప్రసాద్, జి.వి.శ్రీనివాసవర్మ, అమడసాని బాలకేశవరెడ్డి, సయ్యద్ దౌలత్ బాషా, చావా సుబ్బయ్య, పాలపర్తి నారాయణరావు, సయ్యద్ జిలానీ, చావా లక్ష్మీనారాయణ, తిరుపాలు, పి.లక్ష్మయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుపై అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని హసనాబాద్ గ్రామంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ రైతులకు ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం గురించి అవగాహన కల్పించి, ప్రతి రైతు ఈ సంఖ్య నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం ద్వారా అమలు అయ్యే పథకలైన పీఎం కిషన్, అన్నదాత సుఖీభవ పథకం, వ్యవసాయ పనిముట్లు, సూక్ష్మ పోషకాలు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, సున్నా వడ్డీ పంట రుణాలు ఇలాంటి పథకాలు రావాలంటే తప్పనిసరిగా నమోదు సంఖ్య చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఇప్పటికి నమోదు చేసుకొని రైతులు మీ యొక్క



రైతు సేవా కేంద్రం నందు గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్‌కు అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్ తీసుకొని వెళ్లి నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చైతన్య కుమార్, వి.ఏ.ఏ శివ నాయక్, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌పై హర్షం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ పెద్ద దోర్నాల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి ఇంత బడ్జెట్ ఫస్ట్ టైం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు అభినందన తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఘనమైన బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. అల్ప సంఖ్యాక వర్గాల కొరకు 5434 కోట్లు, ప్రభుత్వ స్కూల్స్ గ్యాస్ ఫండింగ్ కొరకు 2 వేల కోట్ల, మనబడి పథకానికి 3486 కోట్లు, తల్లికి వందనం పథకానికి 9407 కోట్లు, బాల



సంజీవని పథకానికి 1.163 కోట్లు, తెలుగు భాష అభివృద్ధికి 10 కోట్లు కేటాయింపులు జరగడం సంతోషం.అంతే కాకుండా వైద్య, విద్య, ఉపాధి, సంక్షేమ రంగాలకు పెద్ద పీట వేస్తూ రాష్ట్ర అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపులు జరగడం అభినందనీయమన్నారు. అంతే కాకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంది అని ఈ బడ్జెట్ నిరూపించడం జరిగింది. అంతే కాకుండా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి మరింత ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నాను.ఈ బడ్జెట్ ఎంతో సంతోషకరంగా ఉంది అని హర్షం వ్యక్తం చేస్తున్నానన్నారు.

# పశ్చిమ ప్రాంత వాసులకు వెలుగొండ జీవాధారం

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పశ్చిమ ప్రాంత ప్రజలకు జీవనధారమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు 2000 కోట్లు కేటాయించాలని సిపిఐ మండల కార్యదర్శి జీవి గురునాథం డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జట్‌ను పునః సమీక్ష చేయాలని కోరుతూ శనివారం సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన బడ్జట్‌లో వెలిగొండ ప్రజక్ట్‌కు కేవలం 359 కోట్లు, ప్యాకేజికి 116కోట్లు మాత్రమే కేటాయించారని, ఈ కేటాంపులు జిల్లా ప్రజానీకాన్ని మోసగించడమే అన్నారు. ఇలా కేటాంపులు ఉంటే ప్రాజెక్టు పూర్తికి కనీసం



15సంవత్సరాలకు కూడా పూర్తి కాకపోవచ్చని, బడ్జెట్‌ను సమీక్షించి 2000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. టి 5 కాలువను మారుమూల ప్రాంతమైన పుల్లలచెరువు లోని చిన్న కండలేరుకు చేర్చాలని కోరారు. కార్యక్రమంలో మండల రైతులు పాల్గొన్నారు.

## రామకృష్ణ పరమహంస జన్మతిథి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం రామకృష్ణ సేవా సమితి లో భగవాన్ రామకృష్ణ పరమహంస జన్మతిథి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హారతి, ధ్యానం, సుప్రభాతం, నిత్యపూజ ,అష్టోత్తర శతనామ పూజ , కదామృత పఠనం, భజనలు, విష్ణు సహస్రనామ పారాయణం, హారతి,నైవేద్యం, పుష్పాంజలి ,కూచిపూడి నృత్యం, కోలాటం నిర్వహించారు. అనంతరం 350 మంది భక్తులకు మంతెన సత్యనారాయణ రాజు,దాతల సహకారంతో భోజన ప్రసాదంను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుమెత్స బాపిరాజు, ఏ. వెంకటేశ్వర్లు, బుర్ల బుల్లియ్య,సనకా శ్రీనివాసరావు,ఆలపాటి సాంబశివరావు, రావి సుభాష్ రెడ్డి, తునుగుంట్ల రామ్మోహన్ రావు,సుబ్బారావు, బాజి , కృష్ణమూర్తి,స్వామి ,సత్యవతి,మణి ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సన్మానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు ఎస్.వి. నారాయణరెడ్డి పదవి విరమణ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మస్తాన్ నాయక్ మాట్లాడుతూ ఎస్‌వి నారాయణరెడ్డి సేవలు విద్యా రంగానికి అమూల్యమైనవి. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంలో ఆయన చూపిన కృషి అమోఘం. ఆయన తన సేవలతో మార్గదర్శకుడిగా నిలిచారు. సమాజ నిర్మాణంలో విద్య ఎంత ముఖ్యమో ప్రతిసారీ నిరూపిస్తూ, ఎంతో మంది విద్యార్థులకు భవిష్యత్తు తీర్చిదిద్దారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఎంపి కలిశెట్టి



పామూరు, మేజర్‌న్యూస్: ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నామని విజయనగరం జిల్లా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కోడిగుంపల గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొప్పుల్లి సురేష్, పునుగుపాటి మాల్యాద్రి, కొప్పుల్లి రాజా, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం

### హాజరైన విద్యార్థులు 1243, గైర్హాజరు

అద్దంకి, మేజర్‌న్యూస్: ఇంటర్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నియోజకవర్గ పరిధి లోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లోని మొత్తం ఐదు కేంద్రాల ద్వారా 1308 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 65 మంది గైర్హాజరీతో 1243 మంది పరీక్షలు రాశారు. ఉదయం తొమ్మిది గంటల నంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరిగాయి. నిఘా కెమేరా పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పోలీసు బందోబస్తు నడుమ పరీక్షలు జరిగాయి.

## కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ చీమకుర్తిలో ధర్నా




చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆప్కాస్ ఉద్యోగులు, కార్మికులను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనే రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ శనివారం మునిసిపల్ కార్యాలయం వద్ద మునిసిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ చీమకుర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. పట్టణ కార్యదర్శి పి. పద్మ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సీఐటీయు నాయకులు పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ కార్మికులు తమను పర్మినెంట్ చేయాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని కోరుతుంటే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దుచేసి కార్మికులను ప్రవేట్ ఏజెన్సీలకు అప్పగించాలని నిర్ణయించడాన్ని సీఐటీయు తీవ్రంగా వ్యతిరేకస్తుంది అన్నారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే పోరాటం ఉధృతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఏడుకొండలు, కోటేశ్వరరావు, నాగయ్య, అరుణ, చెన్నమ్మ, కోటేశ్వరి శ్రీను, గోవిందు, దాసు,వెంకటేశ్వర్లు నరసయ్య పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీమలమర్రి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి, డూమా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి జోసెఫ్ కుమార్, ఎంపీడీవో కే రాఘవేంద్ర తో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ పెన్షన్ నగదును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో కే రాఘవేంద్ర మాట్లాడుతూ చీమకుర్తి మండలం లోని 17 సచివాలయ పరిధిలో 6015 మంది పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా తొలి రోజే 5644మందికి పెన్షన్లు పంపిణీ చేసి 93.8 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో కే రాఘవేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 20, 21వ బ్లాక్ నందు ఉదయం 7 గంటలకు ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయు కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రకాశం జిల్లా సెక్రెటరీ తిరుమలశెట్టి వీరయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొని పింఛన్దారుల ఇంటికి వెళ్లి నగదు నాలుగు వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



# మార్చి నుంచి మారిన నిబంధనలు

### చిన్న పిల్లలు వాహనం నడిపితే భారీ జరిమానా




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం రవాణా నియమాలు వాహనదారులకు హెచ్చరిస్తూ కొత్త రూల్స్ 2025 మార్చి 1 నుండి అమలులోకి రానున్నాయనీ ఎస్సై సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ప్రజలు నిబంధనలను ఉల్లంఘిస్తే,భారీ జరిమానా చెల్లించవలసి ఉంటుందనీ ఆయన అన్నారు. కొత్త నిబంధనల ప్రకారం ఎవరైనా లైసెన్స్ లేకుండ వాహనం నడిపితే 5వేలు, హెల్మెట్ ధరించకుంటే 1000రూపాయలు, అతివేగంగా వాహనం నడిపితే 1000రూపాయలు, 18 ఏళ్ల లోపు వారు డ్రైవింగ్‌కు పాల్పడితే రూ.25,000 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అంతే కాకుండా వాహన యజమాని డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేయవచ్చు అని తెలిపారు. మైనర్‌కు 25 సంవత్సరాల వయస్సు వరకు లైసెన్స్ ఇవ్వరు.18 ఏళ్లు నిండిన తర్వాత మాత్రమే లైసెన్స్ జారీ చేయబడుతుంది. డ్రైవర్ యూనిఫాం లేకుండా డ్రైవింగ్ చేసిన వారికీ 300 రూపాయలు, డిఎల్, ఆర్‌సి పత్రం లేకపోతే 2000 నుంచీ 4000రూపాయలు వాహనానికి సంబందించి సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తే1000 రూపాయలు, మైనర్‌లు వాహనాలు నడపడిపితే 25000వేల రూపాయలు జరిమాను విధిస్తామని ఎస్సై సంపత్ కుమార్ తెలియజేశారు. కొత్త చలానాలు అమలు లోకి వస్తున్నందున ప్రజలందరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, తమ వాహనాలకి సంబంధించిన ఉపయోగంలో ఉన్న డాక్యుమెంట్స్ అన్నీ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఎవరు కూడా పెరిగిన చలానాల బారిన పడవద్దని, ప్రతి వాహనదారుడు పోలీస్‌కు సహకరించాలని తెలియజేశారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా డాక్యూమెంట్స్ కలిగి ఉండాలని, హెల్మెట్, సీటు బెల్టు ధరించాని, మద్యం తాగి డ్రైవింగ్ చేయకూడదని. వాహనదారులు కేంద్ర మోటార్ వెహికల్ చట్టం గురించి తెలుసుకోవడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం చాలా ముఖ్యమని, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి సహాయపడుతుందన్నారు. అందరూ కూడా అమెండ్మెంట్ అయిన వాహన చట్టాన్ని గౌరవిస్తూ, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, జరిమానాల బారిన పడకుండా ఉండాలని ఎస్సై సంపత్ కుమార్ ప్రజలను కోరారు.

## పాఠశాలలకు ఉచిత విద్యుత్ పథకంపై హర్షం: ఏపిటిఎఫ్

తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పాఠశాలలకు ఉచిత విద్యుత్తు పథకాన్ని ప్రవేశపెట్టడం పట్ల ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) తాళ్లూరు మండల శాఖ హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని అభినందించింది. గతంలో పాఠశాలలకు కేటాయించే నిధులలో ఎక్కువ భాగం కరెంట్ బిల్లులకి సరిపోతాయి ఒక్కో పాఠశాలకు ప్రతినెల 500 రూపాయలు నుండి పదివేల రూపాయలు వరకు విద్యుత్ బిల్లులు వచ్చే పాఠశాలు ఉన్నాయి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా ఆయా పాఠశాలలకు ఉపశమనం లభించినట్లు అవుతుంది. పాఠశాలకు ఇచ్చే గ్రాంట్లను పాఠశాల అభివృద్ధికి, రోజువారి ఖర్చులకు ఉపయోగించుకొనుటకు ప్రధానోపాధ్యాయులకు వెసులుబాటుగా ఉంటుంది. పాఠశాలలకు ఉచిత విద్యుత్ పథకం




ప్రవేశ పెట్టడం పట్ల తాళ్లూరు మండల శాఖ గౌరవ అధ్యక్షులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి, అధ్యక్షులు గండూరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి నారిపెద్ది శ్రీనివాసరావు, మండల కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉత్తమ విద్యా ద్వారా సమాజాభివృద్ధి

### అద్దంకి రూరల్ సీ ఐ మల్లికార్జునరావు



పంగులూరు, మేజర్ న్యూస్: విలువలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా సమాజాభివృద్ధి చెందుతుందని , అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జున రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. ఆడపిల్లలను తల్లిదండ్రులు తప్పనిసరిగా చదివించాలన్నారు. ఆడపిల్లలని నిర్లక్ష్యం చేయకుండా వారికి సరైన విద్య నేర్పించి వారిని సమాజంలో ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లి దండ్రులపై ఉందని అన్నారు. ఆడపిల్లలు ఈ రోజుల్లో యుద్ధ విమానాలు కూడా నడుపుతున్నారని, పురుషులకు సమానంగా అని రంగాల్లో ముందుంటున్నారని మల్లికార్జునరావు అన్నారు. రేణింగవరం ఎస్సై వినోద్ బాబు మాట్లాడుతూ, మహిళా విద్యను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. అనంతరం ఆడపిల్లల ఎత్తు బరువులను కొలిచి, వారికి ఆరోగ్య పరమైన సలహాలను అందజేశారు. కచ్చితంగా వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొప్పోలు రమాదేవి, పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ బాల రాజేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

## కోనేరులో నీరు నింపేందుకు ట్రైల్ రన్ నిర్వహించిన నాయకులు

పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక వాసవి కాంప్లెక్స్ లోని కోనేరులో నీరు నింపేందుకు శనివారం నూతన మోటర్ ను ఏర్పాటు చేశారు. అనంతరం నూతన మోటారుతో ట్రైల్ రన్ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, టిడిపి జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, స్వామి సేవకులు ఒగ్గు వెంకటరామయ్య, సామిరాజా పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంతోనే బీసీలకు మేలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: బీసీలకు ఎంతో అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందని టీడీపీ యూత్ నాయకులు గిద్దలూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘము నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బోధనబోయిన అరుణ్ యాదవ్ పేర్కొన్నారు.



అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఏపీ చరిత్రలో ఎన్నడూలేని విధంగా రూ.47,456కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మార్కాపురం జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు సాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశంలో త్వరితగతిన మార్కాపురం జిల్లా ప్రకటించాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ వెంటనే ఇవ్వాలని ఈ ప్రాంత శాసనసభ్యుల ద్వారా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎన్డీఏ నాయకుల దృష్టికి తీసుకువెళ్లాలని సమావేశంలో పాల్గొన్న వక్తలు పిలుపునివ్వడం జరిగింది.

## వితంతు పెన్షన్ పంపిణీ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరు గ్రామ పంచాయతీలో నూతనంగా మంజూరు అయిన వితంతు పెన్షన్ దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి తరుపున మండల టీడీపీ నాయకులు ఇడమకంటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరవది మేజర్ నీటి సంఘం ఉపాధ్యక్షులు తూము శివనాగిరెడ్డి, డీలర్ ఎన్.శ్రీను, గ్రామ టీడీపీ నాయకులు తూము నాగేంద్ర రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రమణా రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ నెల ప్రారంభం

వేటపాలెం, మేజర్‌న్యూస్: శనివారం నుండి రంజాన్ మాసం ప్రారంభమైనట్టుగా వేటపాలెం మర్కస్ అక్సా మసీద్ మౌలానా కలీముద్దీన్ అన్సారి ప్రకటించారు. ఆదివారం వేకువజామున దీక్షతో ఉపవాసాలు ప్రారంభమవుతాయని నెలరోజుల పాటు నియమనిష్ఠలతో జరుగుతాయన్నారు. రంజాన్ పవిత్ర



మాసం సమస్త మానవాళికి శాంతి, విశ్వాసం, ఇతరుల పట్ల ప్రేమ, ఆనందాన్ని తీసుకురావాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# కార్యకర్తలే పార్టీకి బలం

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా... అందుబాటులో ఉంటా

## రికార్డు స్థాయిలో 60 వేలకు పైగా సభ్యత్వాలు

## కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

## సభ్యత్వ కార్డుల పంపిణీలో ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్ : కార్యకర్తలే పార్టీకి బలం, పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు తాను అండగా ఉంటానని ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు భరోసాను ఇచ్చారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం సభ్యత్వ కార్డుల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు తాను అండగా ఉంటాను. ఏ సమస్య వచ్చినా మన కార్యాలయ తలుపులు తెరుచుకొనే ఉంటాయని తెలిపారు. నియోజకవర్గంలో 60 వేలకు పైచిలుకు రికార్డు స్థాయిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు నమోదు జరిగిందని తెలిపారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు గ్రామాలలో ప్రతి సభ్యత్వం తీసుకొన్న ప్రతి ఒక్కరికి కార్డు చేరావేయడంతో పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమం, అభివృద్ధి గురించి తెలియపరచాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.





# గాంధీ ఈ-టెక్నోలో సైన్స్‌డే

## అబ్బురపరిచేలా సైన్స్ ప్రదర్శనలు

## తిలకించిన కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: మంగమూరు డొంకలో ఉన్న గాంధీ ఈ-టెక్నో స్కూల్లో సైన్స్‌డే శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ప్రిన్సిపాల్ సిహెచ్ మాధురి పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో కరస్పాండెంట్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, ముఖ్య అతిథిగా గణిత ఉపాధ్యాయులు శివప్రసాద్ హాజరై సైన్స్ ప్రదర్శనలను తిలకించారు. విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కరస్పాండెంట్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతోందన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యార్థుల్లో మేథాశక్తి పెరగాలన్నారు. ఆ దిశగా విద్యార్థులకు నైపుణ్యతను అందిపుచ్చుకునేలా మా ఉపాధ్యాయ బృందం బోధన చేయడం జరుగుతుందన్నారు. ప్రిన్సిపల్ సిహెచ్ మాధురి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా విద్యాబోధన మా ప్రత్యేకత అన్నారు. విద్యార్థి దశ నుంచే వారికి జ్ఞాపకశక్తి, మేథస్సును పెంచే దిశగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెన్త్ ఇన్‌చార్జి ఉమాదేవి, ఉపాధ్యాయులు నరసింహారావు, రాజు, జోషి, వెంకటేష్, ఉపాధ్యాయురాళ్లు శైలజ, సుబ్బలక్ష్మి, నాగమణి, ప్రియాంక, శ్రావణి, భారతి, రమాదేవి, శ్వేత, శ్రీలత, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులూ.. విజయీభవ

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వినూత్న కార్యక్రమం

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంక్షేమ హాస్టళ్లలో పది, ఇంటర్ విద్యార్థులతో ముఖాముఖి





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వినూత్న కార్యక్రమం నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులతో శనివారం ప్రకాశం భవనం నుంచి జూమ్ మీటింగ్ నిర్వహించారు. పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న తీరుపై ఆరా తీశారు. పలువురు విద్యార్థులతో ఆమె ముఖాముఖి మాట్లాడారు. వారి భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి పదో తరగతి పరీక్షలు పాస్‌పోర్టులాంటివని ఆమె వ్యాఖ్యానించారు. ఒత్తిడికి గురికాకుండా సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఈ దిశగా అవసరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని జిల్లా యంత్రాంగం కల్పిస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులకు ఇప్పటికే ఆల్ - ఇన్ - వన్ గైడ్లు ఇచ్చామని, టూటర్లను కూడా పెట్టామని అన్నారు. వీటిని ఉపయోగించుకుని హాస్టళ్ళలో ఉంటున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, 90 శాతానికి పైగా మార్కులు సాధించాలని విద్యార్థులలో విశ్వాసం నింపారు. కేవలం పదో తరగతితోనే చదువు ఆపొద్దని, కనీసం డిగ్రీ పూర్తి చేయాలని చెప్పారు. తనకు 18 ఏళ్లు నిండే వరకు పెళ్లి చేసుకోబోనని ప్రతి ఆడపిల్ల తీర్మానం తీసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని హాస్టల్ వార్డెన్లను ఆదేశించారు. విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి వారి ఈ విద్య, ఆరోగ్య విషయాలలో జాగ్రత్త వహించాలని దిశానిర్దేశం చేశారు. స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న తీరుపై ఆరా తీశారు. గతంలో సాధించిన ఉత్తీర్ణతను తెలుసుకున్నారు. ఉత్తీర్ణత పెంచేలా చర్యలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో ఆకస్మికంగా హాస్టళ్లను తనిఖీ చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, పుల్లలచెరువు నుంచి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.





# బడ్జెట్‌లో నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి పెద్దపీట

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ఒంగోలు, మేజర్‌న్యూస్: చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో నాయి బ్రాహ్మణులకు పెద్దపీట వేయడంపై ఆ సామాజికవర్గ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒంగోలులోని ఎన్‌టిఆర్ భవన్‌లో చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం నాయీ బ్రాహ్మణ నాయకులు మీడియాతో మాట్లాడుతూ మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణులకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గత వైకాపా ప్రభుత్వం నాయీబ్రాహ్మణులను పూర్తిగా విస్మరించిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే నాయీబ్రాహ్మణులకు అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయీబ్రాహ్మణులకు కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. నాయీబ్రాహ్మణులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తామని హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. దానికి సంబంధించి 450 కోట్లు విద్యుత్ రాయితీ కింద కేటాయించిందన్నారు. ఆదరణ -1, ఆదరణ -2 కింద పనిముట్లు అందించేందుకు వెయ్యి కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయం పట్ల నాయీబ్రాహ్మణులు సంతోషం వ్యక్తం చేశారు. నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నిడమానూరి రమేష్, నాయీబ్రాహ్మణ మాజీ డైరెక్టర్ పెళ్లూరి చిన్న వెంకటేశ్వర్లు, రాష్ట్ర సాధికారక కమిటి సభ్యులు పిల్లుట్ల సుధాకర్, ఒంగోలు నగర క్షౌరశాల సంఘం అధ్యక్షుడు అన్నవరపు వెంకటరావు, ఒంగోలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నిడమానూరి హనుమంతరావు, నిడమానూరి యలమంద పాల్గొన్నారు.

# సృష్టికి ఆధారం మహిళ: ఏఎస్పీ విఠలేశ్వర్



బాపట్ల, మేజర్‌న్యూస్: సృష్టికి ఆధారం మహిళ, మహిళగా పుట్టినందుకు గర్వపడాలని అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ విద్యార్థినులకు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు మార్చి 1 నుండి 8 వరకు మహిళ సాధికారిక వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నారు. అందులో భాగంగా బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ సిఐ రాంబాబు శనివారం స్థానిక కాపు కల్యాణ మండపంలో రక్తదాన, వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్ హాజరయ్యారు. రక్తదానం చేసిన వారిని అభినందించి పండ్లు, పళ్లరసం అందించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ మాట్లాడుతూ 1908లో న్యూయార్క్ నగర వీధుల్లో తమ హక్కులు, సమానత్వం సాధనకు సుమారు 18 వేల మంది మహిళా కార్మికులు నిర్వహించిన వీరోచిత పోరాటానికి గుర్తుగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. 1909 అమెరికాలో తొలిసారిగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారని తెలిపారు. 1975న ఐరాస మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించిందని వివరించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ సమస్యలను చెప్పుకోవడానికి అవమానంగా భావించే మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా పరిష్కరించుకోవచ్చునన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖకు చెందిన మహిళా అధికారులు, పోలీస్, వైద్య, న్యాయశాఖలకు సంబంధించిన మహిళా అధికారులు ఉంటారని చెప్పారు. మహిళలకు ఏదైనా సమస్య వస్తే వారికి అండగా ఉంటూ ఆశ్రయం కల్పించడం జరుగుతుందన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్ హెల్ప్‌లైన్ నెంబర్ 181కు కాల్‌చేసి వారి సహాయాన్ని పొందవచ్చునన్నారు. బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం గేట్ సమీపంలో సఖి వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, ఏ.ఆర్ డిఎస్పీ విజయసారథి, బాపట్ల టౌన్, రూరల్, రూరల్ సర్కిల్ సిఐలు రాంబాబు, శ్రీనివాసరావు, హరికృష్ణలు ఆర్ఐ మౌలుద్దీన్, ఏఆర్ ఎస్ఐ శ్రావ్య, డాక్టర్ త్రివేణి, డాక్టర్ మౌనిక, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఉషారాణి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బిఎస్ నారాయణబట్టు, అధికారులు, సిబ్బంది, పాఠశాల, కళాశాలల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా పంతాని జన్మదిన వేడుకలు



రేపల్లే, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధర్ రావు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకుల కేక్ ను కత్తిరించి పంతాని మురళీధర రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి పార్టీలో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన మురళీ ధరరావు మంచి ఆరోగ్యంతో, భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకుని, ప్రజాసేవకు అంకితం కావాలని కోరారు. ఈ మేరక పంతానికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, టిడిపి నాయకులు టీ మల్లికార్జునరావు, సుబ్రమణ్యం, ధర్మ తేజ, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్, పంతగాని ప్రేమలత చార్లెస్, జీవి నాగేశ్వరరావు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోండి

**- పశువైద్యాధికారి డాక్టర్ ఎం.మోహనరావు**



అద్దంకి, మేజర్‌న్యూస్: గాలికుంటు, బ్రూసెల్లోసిస్ పశువులకు సంక్రమించే గాలికుంటు, బ్రూసెల్లోసిస్ నివా రణకు పశు సంవర్ధకశాఖ అందించే వ్యాక్సిన్ ను పోష కులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.మోహనరావు అన్నా రు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మార్చి ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే ఈకార్యక్రమాన్ని గ్రామాల్లోని పోషకులు గమనిం చుకోవాలన్నారు. అద్దంకి, కొరిశపాడు మండలాల్లోని పశువైద్యాధికరులు బృందాలుగా ఏర్పడి ఉదయం 6 నుంచి 10 గంటల వరకు ప్రతి రైతు ఇంటికి వచ్చి వ్యాక్సిన్ అందించడం జరుగుతుందన్నారు. ఆ సమయ ంలో వారి సూచనలు, సలహాలు పాటించాలని వెల్లడిం చారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినట్లయితే పెను నష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. ఈ రెండురకాల వ్యాక్సిన్లు పూర్తిగా ఉచితంగా పశువులకు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## పెన్షన్ పంపిణీ చేసిన ఆర్డీఓ గ్లోరియా



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండల ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీలోని నంది రాజు తోట ఎస్.టి.కాలనీలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న బాపట్ల ఆర్డీవో పి. గ్లోరియా.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రవీణ రాణి పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో మహిళా దినోత్సవ వేడుకలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలు సూపర్వైజర్ విజయలక్ష్మి, ఫజరున్నిసా ఆధ్వర్యంలో అంగనవాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు మాట్లాడుతూ మహిళల విద్యావంతురాలు అయితే ఆ కుటుంబంలోనే వ్యక్తులందరూ చైతన్యవంతులవుతారని అన్నారు.

# చేనేత పరిశ్రమపై పాలక పక్షాల చిన్నచూపు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఐదు లక్షల మందికి పైగా జీవనోపాధిని పొందుతున్న చేనేత పరిశ్రమ పట్ల పాలక ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ఆరోపించారు. శనివారం స్థానిక చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడా పెట్టుబడిదారులకు వేల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న పాలకులు లక్షల మందికి ఉపాధి చూపిస్తున్న చేనేత పరిశ్రమకు కేవలం బడ్జెట్లో రూ 138.07 కోట్లు కేటాయించడం దారుణంగా ఉందని బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు .పాలక ప్రభుత్వాలకు చేనేత కార్మికులపై ఉన్న నిర్లక్ష్య ధోరణి స్పష్టంమవుతుందని ఆయన అన్నారు.ఇందులో త్రిఫ్ట్ ఫండ్‌కు రూ 5 కోట్లు చేనేత సహకార సంఘాల సభ్యులకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు.ఎన్ హెచ్డిసి కి రూ 5 కోట్లు యూనిటీ మాల్ కు రూ 66 కోట్లు కేటాయించడం చేనేత కార్మికుల దగ్గరకు వెళ్లదు. ఇందులో కేవలం ఐదు కోట్లు మాత్రమే చేనేత కార్మికులకు లబ్ది కలుగుతుందని,మిగిలినది అలంకారప్రాయంగా ఉందన్నారు.గత ఎనిమిది సంవత్సరాలుగా సహకార సంఘాలకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు యారన్ సబ్సిడీ,పావలా వడ్డీ, రిబేటు,త్రిఫ్ట్ ఫండ్,మరియు మార్కెట్ ఇన్సెంటు బకాయి చెల్లించే ఊసే బడ్జెట్లో కనిపించలేదని బాలాజీ చెప్పారు.భారతదేశ స్వాతంత్రం పొందిన తర్వాత చేనేతలకు ఎంత దారుణమైన బడ్జెట్ ఎన్నడూ లేదని ఆయన అన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర బడ్జెట్ లో చేనేతకు కనీసం రూ 1500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేసిన విషయాన్ని బాలాజీ గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో నేతన్న నేస్తం కంటే మెరుగైన పథకాలను అందిస్తామని చెప్పి బడ్జెట్లో ఆఊసే లేకుండా చేశారని ఆయన ఆరోపించారు. చేనేత కార్మికుల సంక్షేమానికి, పరిశ్రమ రక్షణకు తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు బాలాజీ తెలిపారు.ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటే శ్వరరావు,కె.వీర మోహన్ రావు, ఏఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో కాకాని పాలెం జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. రోటరీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు సౌజన్యముతో స్థానిక విజయ్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్య శాల వైద్యులు డాక్టర్ వెలగా జగన్ మోహన రావు, డాక్టర్ గాయత్రి పాల్గొని విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు.అనంతరం తగు జాగ్రత్తలు, సూచనలిచ్చారు. పాతశాల ప్రధానోపాధ్యాయులు గురవయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ చంద్రమౌళి, ఊటుకూరు రామకోటేశ్వరావు, దివాకర్ దత్తు, కాకర్ల వెంకటేశ్వర్లు, నర్రా శ్రీలక్ష్మి, జాగర్లమూడి శివకుమారి, కొల్లా భువనేశ్వరి, శ్రీవిద్య, విష్ణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులందరికీ టూత్ బ్రష్, పేస్ట్, బిస్కట్స్, పెన్స్ పంపిణీ చేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: సిఐ సుబ్బరాజు



అద్దంకి, మేజర్‌న్యూస్: పురుషుల తోపాటు సమానంగా ఎదుగుతున్న మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సిఐ ఏ. సుబ్బరాజు అన్నారు. మహిళాదినోత్సవ వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద విద్యార్థినులకు ఉచిత వైద్యశిబిరం, పోలీస్టేషన్ సందర్శన వంటి అంశాలు నిర్వహించారు. కాకానిపాలెం పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ హేమమాధురి ఆధ్వర్యంలో మహిళలకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్యాన్ని కాపాడుకున్నపుడే అనుకున్న లక్ష్యాలను అధిగమించగలరన్నారు. సీఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో మహిళల కోసం ప్రత్యేక ఫిర్యాదులు కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళల పట్ల గౌరవం పెంచేందుకు రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జేవీవీ నాగేశ్వరరావు, మహిళా కానిస్టేబుల్ రాజేశ్వరి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మెప్మా తరపున పొదుపు మహిళా ప్రతినిధులు, వివిధ దుకాణాల్లో పనిచేసే మహిళలు ఈ శిబిరానికి హాజరయ్యారు.

# మతోన్మాద, ఫాసిస్టు శక్తుల పన్నాగాలను దక్షిణ భారత ప్రజలు సహించరు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: భారతదేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని పాటిస్తుందని, ఉత్తర భారతానికి వ్యతిరేకమైన జీవిత విధానం దక్షిణ భారత ప్రజలదని, ఇక్కడి ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవిస్తూ వ్యాపారాలు చేసే సోదరభావం ఆంధ్ర రాష్ట్రంలో ఉందని, ఆ వాతావరణం చెడగొట్టాలని కొందరు మతతత్వవాదులు చేస్తున్న ప్రయత్నాలు సాగవని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు లోకేషలు సెక్యులర్ వాదులని, మాతతత్వాన్ని రెచ్చగొట్టే ఎటువంటి ప్రయత్నాలనైనా చూస్తూ సహించరని, ఆంధ్రలో ప్రజలందరూ మతసామరస్యం వెల్లి విరిసేలా పనిచేస్తారని, కాబట్టి మతతత్వవాదులు తీసే సినిమాలకు, వారు రెచ్చగొట్టేలా చేసే సోషల్ మీడియా పోస్టులకు భయపడకుండా ప్రజలతో విస్తృత సంబంధాలు కలిగి ఉంటూ ఒకరి ఆచార వ్యవహారాలను మరొకరు గౌరవించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రజలందరూ కలిసికట్టుగా పాటుపడాలని ఎంపీజే రాష్ట్ర ప్రజలను కోరుతుందని ఆయన తెలిపారు.

# మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా అసువులు బాసిన మాదిగ అమరవీరులను త్యాగాలను స్మరిస్తూ, మాదిగ ఉద్యోగుల సంఘం మార్కాపురం అధ్యక్షుడు ఏలియా మాదిగ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం వద్ద వారి చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్, ఎం.ఇ.ఎఫ్, ఎంఎస్ఎఫ్, ఎంవిపిహెచ్, ఎమ్మెస్ఎఫ్, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ ఎంఎస్పి అధ్యక్షుడు సీనియర్ నాయకులు పందిటి కాశీ రావు మాదిగ, మార్కాపురం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎనిబెర కిషోర్ మాదిగ, తర్లపాడు మండల అధ్యక్షుడు బాబు మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు సంజీవయ్య, ఆదాం, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, నాయకులు, సురేష్, శ్యామ్, నగేష్, గాలీబ్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ కార్డులు బూత్ ఏజెంట్లకు పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్ర కోటలో తెలుగుదేశం పార్టీలో సభ్యత్వ కార్డులు బూతు ఏజెంట్లకు పంపిణీ చేయడం జరిగింది. బట్టు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు, టిడిపి కార్యకర్తలు తెలుగు దేశం పార్టీ సభ్యత్వం పొందడానికి ఆసక్తి చూపారు అని తెలిపారు. టిడిపి సభ్యత్వం కార్డు తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారిందన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇచ్చిన రాజకీయ విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ అన్నారు. కేవలం 100 రూపాయల సభ్యత్వంతో రూ.5 లక్షల భీమా సౌకర్యం కల్పించేలా టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిం దన్నారు. టిడిపి సభ్యత్వం తీసుకోవ డంతో పేద, బడుగు, బలహీన, వర్గాల ప్రజలందరికీ ప్రమాద బీమా వర్తిస్తుం దని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కూట మి ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. టిడిపి కార్యకర్తలు, ప్రజలందరూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్కే మాబు, చిట్టి శివారెడ్డి, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ 90 శాతం పూర్తి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం శనివారం మండల పరిధిలోని 24 గ్రామాల్లో ఉన్న పెన్షన్ దారులకు పంపిణీ కార్యక్రమం 90 శాతం పూర్తి చేయడం జరిగిందని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి సచివాలయ సిబ్బందిచే ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. వావిలేటిపాడు గ్రామంలో కూడా 95శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పేర్కొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: తాళ్లూరు సబ్ స్టేషన్ 33/11కెవి నందు కరెంటు లైన్లు మరమ్మత్తుల నిమిత్తం, ఆర్‌డిఎస్ఎస్ పని జరుగును. ఉదయం 8.30 గంటల నుండి 12గంటల వరకు తాళ్లూరు సబ్ స్టేషన్ పరిధిలో తాళ్ళూరు విఠలాపురం, రాజానగరం గ్రామాలకు విద్యుత్ అం తరాయం కలుగును. వినియోగదారులు గమనించి సహకరించగలరని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి..శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు.

## టిడిపి కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమం



సిఎ.స.పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు.శనివారం మండలంలోని ఉప్పల పాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచే స్తూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా రాష్ట్రప్ర భుత్వం పనిచేస్తున్నట్లు అదేవిధంగా ప్రతినెలా ఒకటవ తేదీన ఇంటి వద్దకు వచ్చి దాదాపు తొంభైశాతం పింఛన్లు పంపిణీ చేసి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న ట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత చెరుకుపల్లె వెంకటరెడ్డి, సచివాలయ సిబ్బంది, పలువురు నాయకులు, పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలం లోని పునుగోడు గ్రామంలో విద్యు త్ షాక్‌కు గురై వృద్ధుడు మృతి చెందిన సంఘటన జరిగింది. మహా శివరాత్రి సందర్భంగా పునుగోడు గ్రామంలోని ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం ఫ్లెక్సీలను తొలగిస్తున్న క్రమంలో ఫ్లెక్సీ జారీ ప్రక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్సఫారం వైరు పై పడడంతో అక్కడ ఉన్న తోట వెంకట నరసయ్య (69) విద్యుత్ షాక్ కు గురై కాలు, చేయి కాలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. ఎస్సై టి.శ్రీరామ్ సంఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రంజాన్ ఉపవాసం భారతీయ సోదరుల సంప్రదాయం: ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: నెలవంకను సందర్శించిన సందర్భంగా మార్చి 2 ఆదివారం నుండి రంజాన్ మాసం ఉపవాస దీక్షలు చేపడు తున్న ముస్లిం కుటుంబాలకు బాపట్ల నియోజకవర్గ శాసనస భ్యులు వేగేశన నరేంద్ర వర్మ అభినందనలు తెలియ జేశారు. సూర్యోదయం కంటే ముందుగా ప్రాతః కాలం లో ఆహారం స్వీకరించి చంద్రుడు ఉదయించే వరకు ఉపవాసం నిర్వహించి రోజుకు అయిదు సార్లు నమాజ్ చేయడం ఆధ్యాత్మిక అమృత వాహిని వంటిదని నరేంద్ర వర్మ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంతభాగాన్ని పవిత్ర కార్యక్రమాలకు వినియోగించడం ఆదర్శప్రాయంగా పేర్కొన్నారు. ఇఫ్తార్ విందులు ఇవ్వడం ద్వారా సోదర భావాలను ప్రకటించుకోవడం భారతీయ సాంప్రదాయ వైభవంగా పేర్కొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో మెడికల్ క్యాంపు



వేటపాలెం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినో త్సవ వారోత్సవాలలో భాగంగా వేటపాలెం పోలీస్ స్టేషన్ నందు వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో ఓపెన్ హౌస్, మెడికల్ క్యాంప్ కండక్ట్ చేయడం జరిగి ంది. ఈ మెడికల్ క్యాంపు నందు పందినపల్లి పిహెచ్‌సి డాక్టర్ ఎస్.విజయ్ కుమార్ పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థినులకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ, కొన్ని సూచనలు ఇస్తూ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.

# సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలను గుర్తించండి



బాపట్ల మేజర్‌న్యూస్: ఆర్థికంగా అత్యంత వెనుక బడిన కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురా వడమే పి4 లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆర్థికంగా అత్యంత వెనుక బడిన కుటుంబాల సర్వే, పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్ కార్యక్రమంపై జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లకు స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం ద్వారా శనివారం అవగాహన, శిక్షణ కార్యక్రమం కలెక్టర్ నిర్వహించారు. సమాజంలో ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉన్న నిరుపేద కుటుంబాలను గుర్తించడం కొరకు ఈనెల 8 తేదీ నుంచి 18వ తేదీ వరకు సర్వే చేయాలని కలెక్టర్ చెప్పారు. సచివాలయాల సిబ్బంది ద్వారా సర్వే ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. సమాజంలో 20 శాతంగా ఉండే నిరుపేదలైన కుటుంబాల వివరాలు సేకరించాల్సి ఉందన్నారు. అత్యంత ఉన్నతమైన ఆదాయం పొందుతున్న కుటుంబాలు సమాజంలో పది శాతం ఉన్నట్లు అంచనాల మేరకు ప్రాథమిక సర్వే చేయాలన్నారు. పి4 సర్వే ద్వారా గుర్తించిన నిరుపేదలకు అత్యంత ఆదాయం పొందుతున్న కుటుంబాల నుంచి ఆర్థిక చేయూతనందించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మార్చి 8వ తేదీన ప్రారంభించనుందన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక వనరులను సమకూర్చడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు. పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్) విధానం ద్వారా పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలో సుమారుగా 90 వేల కుటుంబాలు ఆర్థికంగా అత్యంత వెనుకబడి ఉంటాయన్నారు. వీరి వివరాలను సచివాలయాల సిబ్బంది పక్కాగా మొబైల్ యాప్ లో పొందుపరచాలన్నారు. సర్వే ప్రక్రియ జాగ్రత్తతో ప్రకడ్బందీగా నిర్వహించాలన్నారు.నిరుపేదల సర్వే వివరాలను గ్రామ సభలలో ప్రకటించిన తదుపరి ప్రజల ఆమోదంతోనే నిర్ధరణ చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. మొబైల్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు సర్వే వివరాలను సచివాలయాల సిబ్బంది నమోదు చేయాలని ఆదేశించారు. కులాలకు సంబంధం లేకుండా నిరుపేదలను గుర్తించడం కొరకు 27 రకాల ప్రశ్నలతో వారి వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. అందులో కీలకమైన ఏడు రకాల ప్రామాణికల ఆధారంగా అత్యంత నిరుపేదలను ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. సర్వే నిర్వహించే సచివాలయాల సిబ్బందిని ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. సర్వే కార్యక్రమం, యాప్ పనితీరుపై తొలుత అధికారులు, తదుపరి మండల స్థాయిలో సచివాలయాల సిబ్బందికి శిక్షణలు ఇవ్వాలన్నారు. ప్రజలు సహకరించేలా విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. శిక్షణ, అవగాహన కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, అనుబంధశాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కమిషనర్‌కు సిపిఎం వినతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కార్యాల యం నందు కమిషనర్ ఐ.శ్రీనివాసులుకి సిపిఎం బృందం ప్రజా సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గిద్దలూ రు నగర పంచాయతీగా ఏర్పడి దాదాపు 14 సంవత్సరాలు అవుతుందని ప్రధానమైన సమస్యలు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.పార్కులు, మంచినీళ్లు, డ్రైనేజ్ కాలువల నిర్మా ణం కొన్ని ప్రాంతాలలో అపరిష్కృతంగా ఉన్నాయని కమి షనర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. 20వ వార్డులలో కొన్ని ప్రాంతాలలో (అర్బన్ కాలనీ, వివేకానంద కాలనీ, ఆర్టీ సీ బస్టాండ్, నల్లగొండ బజారు తదితర కాలనీలు) డ్రైనేజ్ సైడ్ కాలువలు పరిష్కారం కాలేదని, గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ (ఆరో ప్లాంట్) ఒక్కటి కూడా లేదని సిపిఎం బృందం కమిషనర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. వేసవికాలం సమీపిస్తున్న సందర్భంగా 20 వార్డులలో ప్రతిరోజు వాడుకనీరు ప్రతి కుటుంబానికి రెగ్యులర్‌గా ఇవ్వాలని కోరారు. గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో మూడు చోట్ల పార్కులు స్థలాలు కేటాయించిన పూర్తిస్థాయిలో పార్కులు అభివృద్ధి జరగలేదని తెలిపారు. గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని కాశిరెడ్డి కుంట చుట్టూ వాకర్స్ లాగా ఏర్పాటు చేసి అక్కడ కొన్ని ఎక్సర్‌సైజ్ మిషన్లు ఏర్పాటు చేయాలని గత సంవత్సరం కౌన్సిల్ లో తీర్మానం చేసి యంత్రాలు తీసుకొచ్చి కాశిరెడ్డి కుంటలో పెట్టడంతో అవి వాడుకోలు లేకపోవడంతో నిరుప యోగంగా ఉండి ,తుప్పు పట్టిపోతున్నాయని తెలిపారు. గిద్దలూరు నగర పంచాయతీ అభివృద్ధికి, పై సమస్యల పరిష్కారానికై కౌన్సిల్లో నిర్దిష్ట బడ్జెట్ రూపొందించి కౌన్సిల్ సమావేశంలో ఆమోదించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.ఆవులయ్య, నరసింహులు, డి.తామస్, డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఘనంగా రాయల్ స్కూల్ టెన్త్ విద్యార్థుల వీడ్కోలు సభ







మార్టూరు, మేజర్‌న్యూస్: స్థానిక రాయల్ స్కూల్‌లో టెన్త్ విద్యార్థుల వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యద్దనపూడి ఎంఈఓ సిహెచ్ గోపి, రావుల బాపయ్య, సంస్థ హితులు, సన్నిహి తులు టి.సాంబయ్య, దర్శి హైస్కూల్ ఉపాధ్యా యులు వై. రాజారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ సెక్రటరీ, కరెస్పాండంట్ పేరం రవీంద్రబాబు మాట్లాడుతూ పదవత రగతి విద్యార్థిని విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సంస్థ ఇంచార్జి మధుబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని వీడి ఏకాగ్రతతో పరీక్షలు చక్కగా రాయాలని కోరారు. సభ అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం విద్యా ర్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరుల ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన ఉపాధ్యాయులు డివి బాలసుబ్రహ్మణ్యం, పేరం స్వప్న, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, పిల్లల తల్లితండ్రు లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మహిళలు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని ఎస్ఐ వై.నాగ రాజు కోరారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ఉత్తర్వులు మేరకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఐపీఎస్ ఆదేశాలనుసారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల నిర్వహణలో భాగంగా ముండ్లమూరు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ నిర్వ హించారు. సైబర్ నేరాలు పట్ల అవగాహన కల్గి ఉండాలని, సమస్య తలెత్తితే 1930 డయాల్ చేయాలని కోరారు. ఇందులో భాగంగా ముండ్లమూరు మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు వివిధ పాఠశాలల విద్యార్థుల కు ముండ్లమూరు పోలీస్ స్టేషన్ నిర్వహణ, మహిళా ఫిర్యాదుదారులు బాధితులు పట్ల పోలీ సులు చేసిన ప్రత్యేకమైన ఏర్పాట్ల గురించి,అందుబాటులో ఉన్న మహిళా చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: శివరాజ్ నగర్‌లోని టిడిపి నాయకులు కల్లూరి నరసింహు లు - నాగ మల్లేశ్వరి కుమార్తె టిడిపి 15వ వార్డ్ కౌన్సిలర్ కల్లూరి మహేశ్వరీ వివాహ వేడుకలకు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ మహేష్ హాజరై వివాహ శు భాకాంక్షలు తెలియచేశారు. అదేవిదంగా కొత్తపల్లిలో టిడిపి నాయకులు గొర్రె వెంకట రామిరెడ్డి, మల్లేశ్వరిల కుమార్తె గాయత్రి వివాహ వేడుకలకు డాక్టర్ లక్ష్మి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నా, టిడిపి యువ నాయకులు దారం సుబ్బారావు, బత్తుల శ్రీనాద్, ఇత్తడి దినకర్, ఐ టిడిపి మండల కన్వినర్ పత్తిపాటి అంజి, బెల్లా శ్రీను, నరసింహారెడ్డి, టిడిపి , జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాలికలకు సైకిల్ ర్యాలీ



దర్శి, మేజర్‌న్యూస్: మహిళా దినోత్సవం సందర్భంగా ఒకటి నుండి ఎనిమిది వరకు జరిగే వార్షిక కార్యక్రమాలలో భాగంగా దర్శి జడ్పీ గర్ల్స్ హై స్కూల్ నందు కిషోర్ బాలికలకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపి ఓ సిహెచ్ భారతి, ఎంఈఓ 2 రమాదేవి సూపర్వైజర్ అనురాధ, హెచ్ఎం ఖాదర్ మస్తాన్ వలి, స్కూల్ టీచర్స్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాలలో రాణించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినో త్సవ వారోత్సవాలలో భాగంగా శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్. పార్వతి ఆధ్వర్యంలో బేటి బచావో, బేటి పడావో, ఆడపిల్లను పుట్టనిద్దాం, బ్రతక నిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం నినా దాలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా సూపర్ వైజర్ పార్వతి మా ట్లాడుతూ నేటి బాలికలే రేపటి మహి ళలని అన్ని రంగాలలో మహిళలు ముం దుకు వెళ్తున్నారని అన్నారు. బాలికలు బడి మానేయకుండా విద్యను అభ్యసిం చాలని కోరారు. అనంతరం కంచర్లవారి పల్లి అంగన్వాడీ కేంద్రంలో ఆడపిల్లల పేరున మొక్కలను నాటడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం డి.అనురాధ, అంగనవాడి కార్యకర్తలు కళ్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



పామూరు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆనందంగా సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్. గౌస్ బాషా, దయుండే శివశంకర్, షేక్. కాజా రంతుల్లా, మల్లె బోయిన బాలబ్రహ్మం, ఆవుల రమణమ్మ, మద్దిశెట్టి రమాదేవి, మండ్లా రమణయ్య, పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని దిరిశవంచ గ్రామం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు పదో తరగతి చదువుతున్న 82 మంది విద్యార్థిని, విద్యార్థులకు జమింటరి బాక్స్, ప్యాడ్‌లను యడవల్లి ఎంపిటిసి సభ్యులు వట్టివేళ్ల రంగబాబు శనివారం పంపిణీ చేశారు. విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలు బాగా వ్రాసి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ సంధర్భంగా పరీక్షా సామాగ్రి అందజేసిన ఎంపిటిసి రంగాబాబును పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## అభయ రామస్వామి ఆలయ వార్షికోత్సవంలో కృష్ణ కిషోర్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నల్లబండబజారు, నాయిబ్రాహ్మణ కాలనీలో నిర్వహించిన శ్రీ గణపతి, త్యాగరాజ సమేత అభయ రామస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సోదరుడికి పూలమాల శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## దూపాడుకు చెత్త ట్రాక్టర్ కేటాయింపు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని దూపాడు గ్రామ పంచాయతీకి స్వచ్ఛత, పారిశుధ్యం కోసం ట్రాక్టర్ కేటాయించడం జరిగింది. శనివారం మార్కాపురం మహీంద్రా షోరూం వద్దగూడూరి ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా శనివారం డెలివరీ తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం స్వచ్ఛత నిధులతో దూపాడు గ్రామానికి ట్రాక్టర్‌ని కేటాయించినందుకు గ్రామ సర్పంచ్ ఎనిబేర అనూష కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే యర్రగొండపాలెం నియోజకవర్గంలోని 5మండలాలను అభివృద్ధి వైపుకు నడిపిస్తూ, అందరి మన్ననలు అందుకుంటున్నగూడూరి ఎరిక్షన్ బాబుకి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజ్ కుమార్, ఇఓఆర్‌డి రామసుబ్బయ్య, ఆళ్ళ నాసర్ రెడ్డి, ఒంగోలు టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి, పంచాయతీ సెక్రటరీలు పూసల బాల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ కాలేజీలో 'మినీ సైన్స్ ఎక్స్‌పో'



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నందు ఇ.ఇ.ఇ విభాగ మూడవ సం. విద్యార్థులకు విజయవంతంగా మిని ప్రాజెక్ట్ ఎక్స్‌పోను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా కె. జగదీష్ బాబు మాట్లాడుతూ జాతీయ సైన్సు దినోత్సవం సందర్భముగా ఇ.ఇ.ఇ విభాగ ఆధ్వర్యంలో మిని ప్రాజెక్ట్ ఎక్స్‌పోను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా కె.జగదీశ్ బాబు తెలిపారు. ఇ.ఇ.ఇ విభాగాధిపతి డా.ఎస్.వి.డి అనిల్ కుమార్ మాట్లాడుతూ విధ్యార్థులు ఆధునిక టెక్నాలజిలపై అనుబంధం పెంచుకొని ఆధునిక టెక్నాలజిల ప్రయోజనాలను సామాన్య మానవులకు అందుబాటులో తెవాలని తెలిపారు. ఈ మిని ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో 17 ప్రాజెక్టులను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ మిని ప్రాజెక్టులో విద్యార్థులు ఆధునిక టెక్నాలజిల్కైన సోలార్ ఎనర్జి, ఆర్డినో టెక్నాలజి, ఐ.ఒ.టి టెక్నాలజిలను ఉపయోగించి సామాన్య మానవులకు ప్రతి రోజుఉపయోగ పడే విధముగాప్రాజెక్టును తక్కువ ఖర్చులో తయారుచేసి ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ వర్క్‌షాపునకు ఎ.అరుణ్ కుమార్ కోఆర్డినేటరుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం సరికాదు




కనిగిరి, మేజర్‌న్యూస్: వెలిగొండ ప్రాజెక్టుకు తక్కువ నిధులు కేటాయించడం పట్ల కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ సెంటర్లో సిపిఎం శ్రేణులు శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టుకు రూ.300 కోట్లు కేటాయించి నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. బడ్జెట్‌ను సవరించి వెంటనే రూ రెండువేల కోట్లను వెలిగొండ ప్రాజెక్టు కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం కనిగిరి అభివృద్ధి చెందాలంటే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కావడం ఒక్కటే మార్గమని అన్నారు. రూ.7 కోట్లు కేటాయిస్తే పాలేటి పల్లి రిజర్వాయర్ వినియోగంలోకి వస్తుందన్నారు. నిమ్స్ ప్రాజెక్ట్ నిరుపయోగంగా బీడు భూములతో పూర్తికాక వెక్కిరిస్తూ దర్శనమిస్తుందన్నారు. బడ్జెట్లో సూపర్ సిక్స్ పథకాలకు నిధులు తక్కువగా కేటాయించారని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ లేకపోవడం సరికాదన్నారు. తక్షణమే ప్రజల ఆకాంక్షలకనుగుణంగా బడ్జెట్లో మార్పులు చేసి నిధులు కేటాయించకపోతే ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్కే బషీరా, ఆర్.ఏడుకొండలు, నరేంద్ర, టోపీ వలి, ప్రసన్న, శాంత కుమారి, కాశయ్య, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# అడవిపందుల దాడిలో దెబ్బతిన్న మొక్కజొన్న పంట



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో పలు గ్రామాల్లో కంకిదశలో ఉన్న మొక్కజొన్న పంట మీద అడవిపందులు దాడి చేసి పంటను ధ్వంసం చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో వి.బైలు, చెన్నపునాయునిపల్లె, డిజిపేట,రేగులచెలక తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల్లో మొక్కజొన్న పంటను వేశారు. వి.బైలు గ్రామంలో సుమారు 50ఎకరాల్లో మొక్కజొన్న పంట వేయగా గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ సారె వెంకటసుబ్బయ్య వేసిన రెండు ఎకరాలలో ఒకఎకరం పూర్తిగా అడవిపందులు ధ్వంసం చేయడంతో వేలాది రూపాయలు ఖర్చుపెట్టుకుని పంట చేతికి అందే సమయంలో దెబ్బతినడంతో రైతు వెంకటసుబ్బయ్య ఆందోళన చెందుతున్నారు.అదేవిధంగా మండలంలో మొక్కజొన్న సాగుచేసిన రైతులు రాత్రింబవళ్లు నిద్రపోకుండా కాపలాగా ఉన్నప్పటికీ ఏదోఒక సమయంలో అడవిపందులు చొరబడి పంటను నాశనం చేస్తున్నాయి. రైతులు మొక్కజొన్న పంటను కాపాడుకోవడానికి శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. ఈ సందర్భంగా అధికారులు అడవిపందుల బెడద లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని పంటలను కాపాడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# సూపర్ సిక్స్ పథకాలను గంగలో కలిపిన కూటమి సర్కారు

మార్కాపురం, మేజర్‌న్యూస్:రాష్ట్ర బడ్జెట్ ఓ అంకెల గారడీ అని, కూటమి సర్కార్ సూపర్ సిక్స్ పథకాలకు పంగనామం పెట్టారని మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి విమర్శించారు. శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 - 2026 వార్షిక బడ్జెట్ అంతా మోసం అన్నారు. చంద్రబాబు సర్కార్ మరోసారి తన మోసపూరిత నైజాన్ని చాటుకుందన్నారు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని చెప్తూనే బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం అరకొరగా చేశారన్నారు ఈ రెండు పథకాలలోనూ భారీగా లబ్ధిదారుల ను కోత పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది ఆరోపించారు ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపు మహిళకు ప్రతి నెల రూ.15వేలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైంది ప్రశ్నించారు. దానికి బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించ లేదన్నారు ఆర్టీసీ బస్సు, డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తామని ప్రగల్బాలు పలికిన చంద్ర బాబు బడ్జెట్లో దానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని దీనితో లక్షలాది మంది మహిళలను బాబు ఎప్పటిలానే మోసం చేశారన్నారు గత ఎన్నికల సమయంలో జగన్ కన్నా ఎక్కువ సంక్షేమ పథకాలు అందిస్తామని నమ్మించి ఓట్లుయించుకున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని దుస్థితికి వచ్చారన్నారు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అని ఈ బడ్జెట్‌తో మరోమారు రుజువైందన్నారు. అలాగే వెలుగొండ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగింది గత బడ్జెట్లో రూ.399 కోట్లు కేటాయిస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ. 359 కోట్లు కేటాయించింది కేవలం నిర్వాసితులను తరలించడానికే రూ.800 కోట్లు ఖర్చువుతుంది ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ. 2వేల కోట్లు అవసరం. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రులు ప్రాజెక్టును సందర్శించి సమీక్షలు జరిపి కేవలం 116 కోట్లు మాత్రమే బడ్జెట్ లో పెట్టారు వచ్చే జూన్, జూలై నెలలో నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా ప్రాజెక్టు పనులు ఏ విధంగా పూర్తవుతాయి అని ప్రశ్నించారు.

# మహిళ ఆత్మహత్య

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ల గ్రామానికి చెందిన తిరుపతమ్మ తలనొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు కథనం మేరకు మారెళ్ళ గ్రామానికి చెందిన నాగులూరి తిరుపతమ్మ ఆమె తనకున్న తలనొప్పిని తట్టుకోలేక 24న తనకు విపరీతమైన తలనొప్పి వచ్చినట్లు దానిని తట్టుకోలేక ఎలుకల ముందు పేస్టును కూల్ డ్రింకులు కలుపుకొని సేవించినట్లు చికిత్స నిమిత్తం ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేర్చినట్లు తెలిపారు.అక్కడ చికిత్స పొందుతూ శనివారం మరణించినట్లు వచ్చిన డెత్ ఇంటిమేషన్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.హెచ్.ఓ తెలిపారు.

## పోలీస్ స్టేషన్లలో మహిళా దినోత్సవం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి హనుమంతుని పాడు ఎస్సైకి మాధవరావు మహిళ సంరక్షణ కొరకు ప్రభుత్వము ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ నెంబర్లు, ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్లో మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన సహాయ కేంద్రం వివరాలు, ప్రజా రక్షణ కోసం పోలీసులు అనుసరించు విధివిధానాల గురించి వివరించారు.

## శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగింది. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో భక్తులకు తీర్థ ప్రసాదాలు, అల్పాహారం, అన్నదానం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, స్వామివారి రథోత్సవం, కూచిపూడి, కోలాటం మొదలగు కార్యక్రమాలతో విజయవంతంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరిగింది. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ఆలయ కార్యనిర్వహణాధికారి చిక్కుడు శ్రీనివాసులు, ఆలయ అర్చకులు సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నందనవనం పింఛన్ పంపిణీలో చేసిన ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పక్షపాతం లేకుండా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 1983 నుంచి అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించి పార్టీకి ఎనలేని సేవలు చేస్తుందని రాబోయే రోజుల్లో మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పెంచికల రామకృష్ణ, ఆకుపాటి శ్రీను, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కాసిం, ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు, సచివాలయ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పశువుల సంరక్షణ, వ్యాధుల నివారణే లక్ష్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామాల్లో పశువుల సంరక్షణకు వ్యాధుల నివారణకు కేంద్రప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం రూపొందించినట్లు పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్ అన్నారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పధకం కార్యక్రమం ప్రారంభించారు.ఈసందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురం గ్రామంలో పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి వ్యాధుల నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో పశువుల్లో వ్యాధుల నియంత్రణ లక్ష్యంగా పశువులను పరీక్షించి అవసరమైన మందులు ఇస్తున్నట్లు పశుపోషకులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ డాక్టర్ రమేష్, మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్, సిబ్బంది ఆది, పశు పోషకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



జరుగమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపాలెం, దావగూడూరు, వావిలేటిపాడు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆకస్మికంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డిఏఓఎస్ శ్రీనివాసులు ఆకస్మికంగా సందర్శించారు. తొలత ఈ మూడు గ్రామాలలో పెన్షన్ దాల్ వద్దకు వెళ్లి పెన్షన్ తీర్చుకున్నారా లేదా ప్రతినెల తీసుకుంటున్నారా ఇబ్బంది ఏమైనా కలిగిస్తున్నారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ పంపిణీ చేసేటప్పుడు పెన్షన్ పంపిణీ చేసే నిర్వాహకులు ఇబ్బంది కలిగిస్తే చర్యలు కఠినంగా తీసుకోవాలని ఎంపీడీవో ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెన్షన్ దారులు ప్రభుత్వ ఉద్యోగి మాదిరిగా ఒకటో తేదీ వారి పెన్షన్ అందే విధముగా శ్రీకారం చుట్టిందని వీటిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని డిఏఓఎస్ శ్రీనివాసులు పేర్కొన్నారు. వీరి వెంట ఎంపీడీవో ఎంవి రమణమూర్తి, మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కిషోర్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పెన్షన్ ఇంటి వద్ద అందించాలి

### - డిప్యూటీ సీఈఓ బాలమ్మ



పంగులూరు, మేజర్ న్యూస్: పెన్షన్లు తీసుకునే లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది సకాలంలో ఇంటి వద్ద పెన్షన్ అందజేయాలని జిల్లా పరిషత్ సీఈవో, అద్దంకి నియోజకవర్గ ప్రత్యేక అధికారి బాలమ్మ అన్నారు. పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం ఆమె పంగులూరు లోని సచివాలయం-1 లో పెన్షన్ల పంపిణీ నీ పరిశీలించారు. పెన్షన్లు పంపిణీ చేసే సిబ్బందితో పాటు ఆమె ఇంటింటికి తిరిగి లబ్ధిదారులను అడిగి విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలమ్మ మాట్లాడుతూ, సిబ్బంది పెన్షనర్ల ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని, వాళ్ళను ఇబ్బంది పెట్టకుండా సకాలంలో అందించాలని కోరారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ,పంగులూరు మండల ప్రత్యేక అధికారి అనంతరాజు కూడా ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పంగులూరు గ్రామపంచాయతీలో జరిగే డోర్ టు డోర్ వేస్ట్ కలెక్షన్ ఆయన పరిశీలించారు. ప్రజలు ఇచ్చే వేస్ట్ కలెక్షన్ను తడి చెత్త పొడి చెత్త వేరుచేసి చెత్త నుండి సంపద కేంద్రంలో వర్మి ఎరువును తయారు చేయాలని అన్నారు. ఇలా చేసినందువలన గ్రామంలో చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంటాదని, పంచాయతీ కి కూడా ఆదాయ వనరుగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే .స్వరూప రాణి, పంగులూరు పంచాయతీ కార్యదర్శి బి. రాంబాబు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు జోహార్లు




పెద్దదోర్నాల,మేజర్‌న్యూస్: మండలంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి జోహార్ మాదిగ అమరవీరుల అంటూ నినాదాలు చేసుకుంటూ స్థానిక నటరాజ్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్ళారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ జాతి కోసం అమరవీరులైన వారి ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ ఉద్యోగులు సన్నిధి కిషోర్ కుమార్, నేరెళ్ల జాను, తత్తూరి రత్న ప్రసాద్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సింగ బుషి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కటికల దానం, ఉపాధ్యక్షుడు పూర్ణకంటి వెంకటయ్య, నాయకులు జడ్డ హనోక్, జీనా పాల్గొన్నారు.

## ఆడపిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్త గోళ్లవిడిపి గ్రామంలోని యూపి స్కూల్ నందు ఆంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటీ పడవో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. బాలికలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రక్తపరీక్షలు నిర్వహించారు. మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ కెవి సుబ్బమ్మ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2015లో బేటీ బచావో,బేటీ పఢావో నినాదం ప్రవేశపెట్టిందన్నారు. బేటీ బచావో, బేటీ పఢావో అంటే ఆడపిల్లను రక్షించాలి, ఆడపిల్లను చదివించాలి అని తెలిపారు. లింగ పక్షపాతానికి వ్యతిరేకంగా పౌరులకు అవగాహన కల్పించడం,బాలికల సంక్షేమ సేవలు అందించేటమే ఈ పథకం లక్ష్యమన్నారు.బేటీ బచావో బేటీ పఢావో యోజన కింది లక్ష్యాలను సాధించడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అందులో ముఖ్యంగా పిల్లల లింగ నిష్పత్తిని నిర్ణయించడం, లింగ సమానత్వం, మహిళా సాధికారతను సాధించడమేనన్నారు. లింగ-పక్షపాతం, లింగ-ఎంపిక తొలగింపును నిరోధించడమేనని అన్నారు. ఆడపిల్లల మనుగడ, రక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. అలాగే ఆడపిల్లల విద్య, వివిధ రంగాల్లో భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పూజల మూర్తమ్మ, ఏఎన్ఎం పుల్లమ్మ, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు పెంచాలి

### -సిపిఐ మండల సెక్రటరీ కె.వెంకటరత్నం




పొదిలి, మేజర్ న్యూస్: వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశం ప్రజల ఆశాజ్యోతి వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు పెంచాలని సిపిఐ మండల సెక్రెటరీ కె. వెంకటరత్నం పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ ను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెలు ఘనం-కేటాంపులు సంకుచితం అన్న చందంగా ఉందని విమర్శించారు. ప్రధాన్యాతా రంగాలకు కేటాయింపులు తక్కువ ఉన్నాయన్నారు. నీటి పారుదల రంగానికి 18,019కోట్లు అంకె పెద్దదిగానే కనపడుతున్నప్పటికీ వెలిగొండ ప్రజెక్ట్ కు 359కోట్లు, ఆర్,ఆర్ ప్యాకేజికి 116 కోట్లు మాత్రమే కేటాయింపుచేశార న్నారు. రాష్ట్రంలో 4పారిశ్రామిక వాడల అభివృద్ధి చేస్తామని అందులో దొనకొండకు కూడా స్థానం కల్పించడం ఆశ కల్పించినప్పటికీ ఆచరణ అనుమానమే అన్నారు. ఆర్థిక శాస్త్రవేత్తలు, మేధాలు చెప్పిన కొటేషన్స్ మాటల గారండి చేసినప్పటికి ప్రజలకు అర్థం కాదని కూటమి నేతలు భావిస్తే తగిన గుణపాఠం చవిచూడక తప్పదని ఆయన హెచ్చరించారు. తక్షణ బడ్జట్ను పునః సమీక్ష చేసి వెలిగొండ ప్రాజక్ట నిధులు పెంచేవిధంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. లేని పక్షంలో జిల్లా ప్రజల ఆగ్రహం చవి చూడాల్సి వస్తోందన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించాలి

### - సిపిఐ సీనియర్ నాయకులు -



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పశ్చిమ ప్రకాశానికి ఆయువుపట్టు ఈ ప్రాంత రైతుల ప్రాణదాత అయిన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించాలని సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో కేటాయింపులు సక్రమంగా కేటాయించ కుండా 309కోట్లు మాత్రమే కేటాయించడాన్ని నిరసిస్తూ యర్రగొండపాలెం పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ బడ్జెట్ అంచనాలను సవరించి తక్షణమే 2 వేల కోట్ల రూపాయలను కేటాయించి సత్వరమే పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 25-26 సంవత్సర వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టిన దానిలో పూలు సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు కేవలం 359 కోట్లు మాత్రమే కేటాయించారు.ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి 116 కోట్లు కేటాయించారు.ఈ కేటాయింపులు జిల్లా ప్రజానీకాన్ని మోసగించటమేనని ఆయన అన్నారు. ఈ విధంగా కేటాయిస్తే ఇంకా 15 సంవత్సరాలకు కూడా ప్రాజెక్టు పూర్తి కాదన్నారు. బడ్జెట్‌ను పున:సమీక్షించి 2000 కోట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టును పూర్తి చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల అభీష్టాన్ని నెరవేర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అలా కాని పక్షంలో తీవ్రమైన ఉద్యమాలు చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి నక్క తిరుపతయ్య, సిపిఐ నాయకులు షేక్ పీరా సాహెబ్, ఎస్.పిచ్చిరెడ్డి, ఎస్.కృష్ణారావు, ఎస్కె అన్వర్ బాషా, ఎస్.కె.జాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఏపి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తుల నియామకం



పొదిలి, మేజర్‌న్యూస్: ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తుల వెంకటేష్ యాదవ్ నియమితులయ్యారు. ఆ మేరకు శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేతుల మీద నియామక పత్రం అందుకున్నారు. గతంలో బీసీ యువజన విభాగంలో చురుకుగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్న బత్తుల కు రాష్ట్ర బీసీ యువజన సంఘం కార్యదర్శి బాధ్యత అప్పగించారు. బిసి సంఘ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటాలు చేయాలన్నారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసే విధంగా సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు.విద్యార్థులు, యువజనలు, బిసి మహిళలు సంఘంలో చురుకుగా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా చైతన్య పరచాలని కోరారు.భవిష్యత్ కార్యాచరణ బీసీ సంఘం బలోపేతానికి బీసీ హక్కులు కోసం పోరాటాలు చేయాలన్నారు.

ఈ సందర్భంగా బత్తుల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణాయకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని జిల్లాలో బీసీ నాయకత్వాన్ని బలోపితం చేసే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మారి, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు బంక చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పి హైస్కూలులో 'భేటీబచావో భేటీపడావో'



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా శనివారం మండల కేంద్రమైన సిఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంకృషి సేవాసంస్థ ఆధ్వర్యంలో భేటీబచావో భేటీపడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు సమాజంలో లింగ వివక్షకు గురికాకుండా ధైర్యంగా ఉండి మగవారితో సమానంగా అన్నిరంగాల్లో రాణించాలని అదేవిధంగా ఆపద సమయాల్లో వెంటనే సంబంధిత సహాయకులకు సమాచారం ఇవ్వాలని ముఖ్యంగా ఆడపిల్లలు సమాజంలో మంచి గౌరవం లభించేలా సత్ప్రవర్తన కలిగి బాగా చదువుకుని మగవారి కంటే ఎక్కువస్థాయిలో రాణించి సమాజాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు.అనంతరం కిశోర్ బాలికలతో సైకిల్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసా బేగం, స్వయంకృషి సేవాసంస్థ ప్రతినిధి షేక్ నాయబ్ రసూల్, ఐసిడిఎస్ సూపరవైజర్ దేవకృపావరం, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీర రామాపురం శివాలయంలో ఉగ్ర ప్రత్యేక పూజలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వెళుతూ విఆర్ పురం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని కనిగిరి పల్లెలన్నీ పాడిపంటలతో కళకళలాడుతూ ఉండాలని ఆ పార్వతీ పరమేశ్వరులను కోరుకోవడం జరిగిందని అన్నారు కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపేందుకు నా వంతు కృషి చేస్తానని ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మ తిరుపతిరెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేశారు: వైసిపి రాష్ట్ర కార్యదర్శి



పొదిలి, మేజర్‌న్యూస్: గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ పేరుతో అలివిగాని హామీలు ఇచ్చి, గద్దె ఎక్కిన అనంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.వి రమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 సంవత్సరాల అనుభవం ఉన్న చంద్రబాబుకు సూపర్ సిక్స్ పథకాల అమలు కష్టసాధ్యమని తెలిసినప్పటికీ ప్రజలను మరోసారి మోసం చేశారని ఆయన విమర్శించారు. చంద్రబాబు వంచనకు రాష్ట్ర ప్రజలు మరోసారి బలయ్యారని దుయ్యబట్టారు. రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెలతో గారడీ చేశారని, ప్రజల సంక్షేమం అభివృద్ధిని గారికి వదిలేశారని కె.వి రమణారెడ్డి ధ్వజమెత్తారు.

## రామకృష్ణ జయంతి వారోత్సవం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని రామకృష్ణ భక్త సమాజంలో రామకృష్ణ జయంతి వారోత్సవాల కార్యక్రమంలో బ్రహ్మచారి ప్రశాంత్ ఆధ్వర్యంలో భరతనాట్యం వైష్ణవి బృందం తో కార్యక్రమము జరిగింది. బండ్రెడ్డి రజని కళాకారులకు శుభాకాంక్షలు తెలియచేశారు. నాట్య బృంద కళాకారినిలను శాలువా కప్పి సన్మానించారు. మన సంప్రదాయ నృత్యం ను మనం ప్రోత్సహించాలి అన్నారు.

# హత్యా నిందితుడి అరెస్ట్



మార్కాపురం, మేజర్‌న్యూస్: భార్యను, తరువాత అత్తని హత్య చేసి సుమారు 8 నెలలుగా తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిని చాకచక్యంగా పట్టుకొని ముద్దాయిని అరెస్టు చేసినట్లు శనివారం సాయంత్రం పాత్రికేయుల సమావేశంలో డి.ఎస్.పి యు నాగరాజు వివరాలు వెల్లడించారు. కేసు నెంబర్ 107/2024 యు/ఎస్ 103 (1) నేరం జరిగిన తేది మరియు సమయం 30.06.2024 న అర్ధరాత్రి వేములకోటలోని ఈ కేసులో హతురాలు కన్నేసాని నారాయణమ్మ ఇంటి పంచలో,పిర్యాది కన్నేసాని శేషగిరి తండ్రి ఓబయ్య, వయస్సు 41, వేములకోట గ్రామం, మార్కాపురం మండలం. ముద్దాయి రేళ్ళ శీను తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు 36 సంవత్సరాలు, యల్లారెడ్డి పల్లి గ్రామం, యర్రగొండపాలెం మండలం చెందినవాడు.ముద్దాయి నుండి స్వాదీన పరచుకున్నవి హత్య నేరానికి ఉపయోగించిన మడ్డు కత్తి స్వాధీనం పరుచుకొనడం జరిగింది. అయితే ఈ కేసులో ముద్దాయి రేల్ల శ్రీను తండ్రి వెంకటేశ్వర్లు, అనే అతను గతంలో 14.03.2023 న అర్ధరాత్రి తన భార్య సునీత పై అనుమానంతో ఆమెను వేములకోట గ్రామం లోని తన అత్త ఇంటిలో, రోకలి బండతో హత్య చేసి, జైలుకు వెళ్లి, బెయిల్‌పై బయటికి వచ్చినట్లు, తన అత్త కన్నేసాని నారాయణమ్మ తన భార్య రేల్ల సునీతను, తనతో కాపురానికి పంపించకుండా, అడ్డుపడుతూ, తనతో గొడవ పెట్టుకొని, తనను తిడుతుందనే కోపంతో, తన పిల్లలకు తల్లి లేకుండా, అనాధలుగా చేసినదనే కోపంతో ముద్దాయి ఆమెపై, విపరీతమైన పగ పెంచుకొని, 30.06.2024న అర్ధరాత్రి వేములకోట గ్రామంలోని, తన ఇంటిలో నిద్ర పోతున్న తన అత్త నారాయణమ్మను ఉద్దేశ పూర్వకంగా, మడ్డు కత్తి తో విచక్షణా రహితంగా నరికి హత్య చేసి పారిపోగా, మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ లో పైన తెలిపిన హత్య కేసు నమోదు కాబడినది. ముద్దాయి గ్రామంలో వరుస హత్యలు చేయడంతో, గ్రామస్తులు భయ భ్రాంతులకు గురి అయి, రాత్రుళ్ళు గ్రామస్తులకు కంటి మీద కునుకు లేకుండా చేసినాడు. మహిళ పై జరిగిన మరియు జరుగుతున్న హత్య నేరాలను, దాడులను అరికట్టుట లో భాగంగా, ఇలాంటి నేరాలు చేసి, తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిలను పట్టుకోవడానికి మరియు ఇలాంటి కేసులలో పురోగతి విషయంను ఏంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రకాశం జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ పర్యవేక్షణలో మార్కాపురం డి.ఎస్.పి యు నాగరాజు ఆద్వర్యంలో మార్కాపురం సీ.ఐ పి . సుబ్బారావు , మార్కాపురం రూరల్ ఎస్ ఐ పి . అంకమరావు వారి సిబ్బంది బృందాలుగా ఏర్పడి, కేసు పూర్వపరాలు వెలికి తీసి, నేరస్తుని గురించి గాలింపు చర్యలు చేపట్టినట్లు, దానిలో బాగంగా, టెక్నాలజీ ఆధారంగా, ముద్దాయి చెన్నై, పూణే, షిరిడి, నాశిక్, కాశి, వేములవాడ, రామేశ్వరం మరియు తిరుత్తి ప్రాంతాలలో తిరుగుతూ ఉన్నట్లుగా తెలుసుకొని, పోలీస్ లు ముద్దాయి ఆచూకి కొరకు ఆ ప్రదేశాలకు వెళ్ళగా, అతను తప్పించుకొని తిరుగుతూ ఉన్నట్లు, ఈ క్రమంలో ముద్దాయి శ్రీశైలం నుండి త్రిపురాంతకం వెల్లుతున్నట్లుగా రాబడిన సమాచారం మేరకు, దేవరాజు గట్టు ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ వద్ద పోలీస్ బృందాలు కాపు కాచి, చాక చక్యంగా ముద్దాయిని అదుపులోనికి తీసుకోని, తేది 01.03.2025న మద్యాహ్నం 13.15 గంటలకు అరెస్ట్ చేయడమైనది. ముద్దాయిని శనివారం రిమాండ్ నిమిత్తం మార్కాపురం కోర్ట్ వారి ఎదుట హాజరుపర్చవలసి ఉన్నది. హత్యకేసులో సుమారు 8 నెలల నుండి తప్పించుకొని తిరుగుతూ, వేములకోట గ్రామంలో వరుస హత్యలు చేసి, ప్రజలను భయాందోలనలకు గురి చేసిన, ముద్దాయి రేళ్ళ శ్రీనుని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చాకచక్యంగా పట్టుకొని, అరెస్ట్ చేయుటలో ప్రతిభ చూపిన మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి యు.నాగరాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు, మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి.అంకమ రావు, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ షేక్.జిలాని, ఏఎస్ఐ డి .శ్రీనివాస రావు, పి.సిలు పి.వెంకటేశ్వర్లు, జె.అరుణ గిరి, జి.వెంకటేశ్వర్లు, బి.ఆంజనేయులులను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# కూటమి ప్రభుత్వంలో వెలుగొండ పూర్తి



మార్కాపురం, మేజర్‌న్యూస్: వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని అందుకు నిదర్శనం తాజాగా బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టుకు 309 కోట్ల రూపాయలు కేటాయింపులు చేయడమే అని బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి అన్నారు. గత ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో కూడా 300 కోట్ల రూపాయలు వెలుగొండకు కేటాయించిన విషయాన్ని కూడా డాక్టర్ ఏలూరి గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, మంత్రి సత్య కుమార్‌కి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి, జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో కూడా వెలుగొండకు అధిక ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన ప్రాజెక్టు పూర్తి చేసేలా చర్యలు చేపట్టవలసిందిగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నట్టుగా తెలిపారు.. కరువుతో అల్లాడుతున్న పశ్చిమ ప్రకాశం జిల్లాకు వరప్రదాయని అయిన ఈ వెలు గొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసి కరువు రక్కసినుండి కాపాడాలన్నారు.. మరోవైపు అందుకు తగినట్టుగానే ఎన్డీఏ ప్రభుత్వం కూడా చర్యలు ప్రారంభించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రాజెక్టులో అతి ముఖ్యమైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ గురించి కూడా త్వరితగతిన నేను తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్టు వెల్లడించారు. చంద్రబాబు నాయుడు 1996లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని..త్వరలో ఆయన చేతుల మీదుగానే ఈ ప్రాజెక్టు ప్రజలకు అంకితం కావాలని తామంతా కోరుకుంటు న్నామన్నారు. దుర్భిక్షమైన పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని కృష్ణా జలాలు పారించి సస్యశ్యామలం చేయాలని ప్రజలంతా కోరుకుంటున్నారని కూటమి ప్రభుత్వం కూడా ఆ దిశగానే అడుగులు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు డాక్టర్ ఏలూరి.

# మాదిగ అమరవీరులను జాతి మరిచిపోదు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్ల మండలంలోని స్థానిక వెలిగండ్ల ఎమ్మార్పీఎస్ జెండా వెదుల చెరువు రాళ్లపల్లి మోటుపల్లి పలు గ్రామంలోఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో మాదిగ జాతి భవిష్యత్తు కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరులను మాదిగ జాతి ఎప్పుడు మర్చిపోదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు జేపీ రాజు మాదిగ పేర్కొన్నారు. వారు శనివారం కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలంలో పళ్ళు గ్రామాలలో పర్యటించి ఎస్సీ కాలనీలలో మాదిగ అమరవీరుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలు వృధా కావని వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలోనే మాదిగ జాతికి భవిష్యత్తు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తగరం బర్నబాస్, తగరం అంకయ్య, తగర మోహన్, చాగలమరి ఎజ్రా, జే.అబ్రహం, తగరం రమేష్, తగరం రాజరత్నం, రావినూతల మోషే, తగరం సులేమాన్, చాగలమరి ఇశ్రాయేలు, తగరం ఆరోగ్యం, జొన్నలగడ్డ ఏసుదాస్, తగరం జోయల్, జెఫన్యా, భారీ సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వితంతువుకు పెన్షన్ వెంటనే మంజూరు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మొగులూరులో ఇటీవల జనవరి నెలలో అనారోగ్యంతో మరణించిన గోపు నాగేశ్వర రావు భార్యకు వెంటనే పెన్షన్ (స్పౌస్) మంజూరు చేయించి శనివారం అందజేసిన మొగళ్ళూరు టీడీపీ నాయకులు మరియు సచివాలయ సిబ్బంది. భర్త చనిపోయిన నెలరోజుల్లోనే పెన్షన్ మంజూరు చేసిన తెలుగుదేశం పార్టీకి మరియు మొగళ్ళూరు టీడీపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆధ్యాత్మికతలో తరిస్తున్న మల్లికార్జున



పొదిలి, మేజర్‌న్యూస్: అతి చిన్న వయసులోనే పట్టణానికి చెందిన మల్లికార్జున ఆధ్యాత్మికతలో తరించిపోతున్నారు. పరమశివునిపై ఉన్న అపారమైన భక్తితో అందరికీ మంచి జరగాలని అనునిత్యం పరితపిస్తూ ఉంటారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరికి పరమేశ్వరుడి అనుగ్రహం కలగాలన్న లక్ష్యంతో కాళహస్తి, గుడిమల్లం దేవాలయాలకు వచ్చిన రెండు లక్షల మంది భక్తులకు రుద్రాక్షలు ఉచితంగా పంపిణీ చేశారు. ఆ పరమేశ్వరుడి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థనలు చేశారు. పరమేశ్వరుని కృపాకటాక్షాలు అందరిపై ఉండాలనే సంకల్పంతో, కల్మషం లేని మనసుతో ఉచితంగా రుద్రాక్షలు పంపి ణీ చేసిన మల్లికార్జున ను పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. అతి త్వరలోనే దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ నిర్మామహేశ్వర స్వామి ఆలయంలో పర మశివుని ఆశీస్సులతో పెద్ద శివలిం గాన్ని ఏర్పాటు చేస్తానని మల్లికార్జున తెలిపారు.

## 6.84 కోట్లతో బీటి రోడ్లు - మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గ గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణం కొరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 6కోట్ల 84లక్షల రూపాయలు మంజురైనట్లు విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దీనిలో భాగంగా గోవాడ రోడ్డుకు రూ.1.20కోట్లు, వైదన నుండి చెన్నుపల్లి రోడ్డుకు రూ.3కోట్లు, సజ్జాపురంకు రూ.1.20కోట్లు, మేదరమెట్ల నుండి తమ్మవరం రోడ్డుకు రూ.1.44కోట్లు మంజూరయ్యాయని కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్ల ఏర్పాటుకు కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పాఠశాల

### ఘనంగా 10 తరగతి వీడ్కోలు వేడుక



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాల పునాది వంటిదని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే ఆశించిన స్థాయిలో ఎదుగుదల ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి అన్నారు. శనివారం 10వ తరగతి ఫేర్వెల్ ఫంక్షన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉదయం సరస్వతీ విగ్రహం వద్ద సరస్వతి చిత్రపటంకు పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతి బోధించే ఉపాధ్యాయులు విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్రీదేవి మాట్లాడుతూ జిల్లాలోని ఎక్కువమంది విద్యార్థులు ఉన్న స్కూలుగా గుర్తింపు ఉందని, ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె అన్నారు. పదవ తరగతిలో పాఠశాల ఫస్ట్ సాధించిన విద్యార్థికి గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు కృష్ణకుమార్ 10,000 రూపాయలు బహుమతి ఇస్తానని సభలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, ఫంక్షన్ ఆర్గనైజర్ శరత్ చంద్ర, స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 93 శాతం పెన్షన్లు పంపిణీ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలో ఒకటో తేదీ సాయంత్రానికి 93 శాతం పెన్షన్లు పంపిణీ చేశామని జిల్లా పంచాయతీ అధికారి జి వెంకట నాయుడు అన్నారు. శనివారం ఉదయం మండలంలోని అల్లూరు గ్రామ పరిధిలో చింతల లో పెన్షన్ పంపిణీని పరిశీలించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అల్లూరు పంచాయతీలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ ఏవిధంగా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. ఎస్ డబ్ల్యు పి సి షెడ్ పరిశీలించి దాని చుట్టూ పరిశుద్ధ వాతావరణం ఉండేలా చూడాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గౌండ్లపాలెం పంచాయతీ సందర్శించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ ఈవోఆర్డి వేణుగోపాల కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు బాలాజీ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్ఐ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : 8వ తారీఖున ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ నందు నాగులుప్పలపాడు ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించి మహిళలు పట్ల జరుగు నేరాలను గురించి, మహిళ చట్టాలు గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : గ్రామంలోని కడియాల యానాదయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మద్దిపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో మొత్తం 187 మంది విద్యార్థులకు గాను 166 మంది విద్యార్థులు హాజరుకాగా 21 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపర్నెంట్ ప్రవీణా తెలిపారు .స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు కరవాది ప్లస్ టు రాఘవ వోకేషనల్ జూనియర్ కాలేజీ లకు పరీక్షా కేంద్రంగా మద్దిపాడు కళాశాల కేటాయించారని ఆమె తెలిపారు.



## విక్రమ్ హైస్కూల్లో సైన్స్ డే వేడుకలు

### – అబ్బుర పరిచిన విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని రామ్ నగర్ 8వ లైన్‌లో ఉన్న విక్రమ్ హైస్కూల్‌లో అంతర్జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలను కరస్పాండెంట్ చిరంజీవి, డైరెక్టర్ నరేంద్రలు తిలకించారు. విద్యార్థులు చేసిన పలు ప్రాజెక్టులు అందరిని ఆలోచింప చేశాయి. విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కరస్పాండెంట్, డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతోందన్నారు. చిన్నతనం నుండే విద్యార్థుల మేధస్సును పెంపొందించే దిశగా తమ స్కూల్లో సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్ళు కావ్య, జ్యోతి, అనురాధ, రాధిక, మేరి, కోటేశ్వరి, జయశ్రీ, సిబ్బంది ఉన్నారు.

## నేటి నుండి మహిళా వారోత్సవాలు: ఎండిఓ




నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్ :మహిళా వారోత్సవాల్లో భాగంగా శనివారం నాడు మండల కేంద్రమైన నాగులుప్పలపాడు లో మార్చి 1 నుండి 8 వరకు మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎండిఓ మహాలక్ష్మి తెలిపారు తొలుత గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆ మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపులు పోక్సా కేసులు మితిమీరిన వేధింపులు తదితర అంశాలు గురించి 10వ తరగతి విద్యార్థులకు వివరించారు సమాజంలో మహిళలు పాత్ర ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉషారాణి అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజయశ్రీలో రాయితీపై వైద్య సేవలు : డాక్టర్. డి. వెంకటేశ్వర్లు

### జీర్ణకోశ వ్యాధులపై అవగాహన సదస్సు, పేదలకు వైద్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటి మరియు విజయశ్రీ హస్పిటల నిర్వాహకులు డా॥ డి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హస్పిటల్‌లో జీర్ణ కోశవ్యాధులపై ఆహారనియమాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి నెల 1వ తారిఖున తెల్లరేషన్ కార్డు దారులకు 50 శాతం రాయితీతో అందించే వైద్య పరీక్షలు 46 మంది ఉపాయోగించుకున్నారు. వీరిలో 46 మంది ఒ.పి విభాగంలో రాయితీ పొందటమైనది. దీర్ఘకాలిక అన్న వాహిక మరియు జీర్ణాశయం సమస్యలు ముఖ్యంగా అల్సర్ ( పుండు) మరియు క్యాన్సరు వ్యాధి నిర్ధారణ పరీక్ష (గ్యాస్ట్రోస్కోప్)ను 23 మంది వినియోగించుకున్నారు. వీరిలో ఒకరికి అల్సర్ జబ్బు ( జీర్ణాశయం, చిన్నప్రేగు)గా నిర్ధారించటమైనది. పెద్ద ప్రేగు దీర్గకాలిక వ్యాధు లు మరియు క్యాన్సర్‌కు చేసే కొలనోస్కోపి ఒకరికి చేయటం జరిగింది. బ్లెడ్ టెస్టు (ల్యాబ్) కొరకు 42మంది వినియోగించుకున్నట్లు తెలియజేశారు.

## 3వ తేదీ నుండి ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు

### పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కె శివకుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించు ఇంటర్మీడియట్ పరీక్షలు 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి మూడో తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ తరపున పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కె శివకుమార్ తెలిపారు. జిల్లాలో 4175 మంది విద్యార్థులు 21 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు రాయనున్నారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ పాత జిల్లా పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ కు డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు సమావేశం ఏర్పాటు చేసి పరీక్షలకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ ఉంటుందని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోని సెల్ ఫోన్లు అనుమతించ బడవన్నారు. హాల్ టికెట్ ఉన్న అభ్యర్థులు మాత్రమే పరీక్షా కేంద్రానికి అనుమతించాలన్నారు.

## కక్ష సాధింపు చర్యలను కూటమి ప్రభుత్వం మానుకోవాలి

### వైసీపీ పట్టణ అధ్యక్షుడు యాతం మేరీబాబు



చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల ప్రశ్నించే వారిపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని చీరాల వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షుడు యాతం మేరీ బాబు అన్నారు. శనివారం చీరాల నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం అర్థరాత్రి హైదరాబాదు వెళ్లి పోసాని కృష్ణమోహన్ ను ఎప్పుడో 2015 సంవత్సరం నంది అవార్డుల మీద మాట్లాడినటువంటి భావన, అది వారి మనోభావాలు ఇబ్బంది పడ్డాయని అప్పుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇప్పుడు అరెస్టు ఇది అక్రమమా సక్రమమా మీరే జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. సూపరిపాలనపేరుతో వైసిపి నాయకులను సామాన్య ప్రజలను కొటమీ ప్రభుత్వం గోరంగా ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. మరోపక్క ఇంట్లో పిల్లలందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పి కేవలం 8600 కోట్లు బడ్జెట్లో తల్లికి వందనం కింద కేటాయించడం దుర్మార్గమైన అంశమని చెప్పారు. ఈ విధానం చూస్తుంటే తల్లికి వందనం పేరుతో ప్రజలను మోసం చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో ప్రభుత్వం పనిచేస్తుంది :ఎంపి



చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల సూపర్ సిక్స్ పథకాలను ప్రణాళిక బద్ధంగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా చీరాల మండలం జాండ్రపేటలో లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఎంపి కృష్ణ ప్రసాద్ అందజేశారు. పింఛన్ పంపిణీ విధానం, ప్రభుత్వం పనితీరుపై లబ్ధిదారులను ఎంపీ నేరుగా అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతినెలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఆదివారాలు, సెలవ రోజులను సైతం కూడా లెక్కచేయకుండా కచ్చితంగా 1వ తేదీన తెల్లవారకముందే పింఛన్ సొమ్ము ఇంటి తలుపు వద్దకు చేరుతుందని చెప్పారు. ఇది కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధికి నిదర్శనమని ఎంపి చెప్పారు. అత్యంత విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు కట్టుబడి నేడు ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహసిల్దార్ గోపికృష్ణ, ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం, టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, పురుషోత్తం, గుమ్మడి యేసు రత్నం,నాదెండ్ల కోటేశ్వరావు శివరాంప్రసాద్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

## న్యూ ఇయర్ డైరీ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ నూతన సంవత్సర డైరీ- 2025ని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్డ్డి ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వరకుమార్, సహాధ్యక్షులు మసూద్ అలీ, ఒంగోలు టౌన్ కార్యదర్శి మోటా శ్రీనివాసరావు, ఏసురత్నం, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస యాదవ్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.